ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY






శనివారం 14 మార్చి 2026 | Saturday 14 march 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 27 సంచిక: 308 | Vol.No 27 Issue No .308 | www.visionandhra.in


## ఇరాన్ అధ్యక్షుడు మసాద్‌కు ప్రధాని మోడీ ఫోన్

- పరిస్థితులు విపరీతం వైపు దారితీయడంపై ఆందోళన



న్యూఢిల్లీ,మార్చి13 : ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా మిగతా 2లో..

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

- మన్ననూరులో స్వాగతం పలికన కలెక్టర్



మిగతా 2లో..

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- గ్యాస్ కొరత పై జరుగుతున్న ప్రచారాన్ని సమర్ధవంతంగా తిప్పి కొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు
- గృహ ,ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ,ఆశ్రమాలకు ప్రాధాన్యత
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ
- కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ ,మార్చి13 :అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ మిగతా 2లో..

# అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
- కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



గువాహటి,మార్చి13 అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య–చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి–న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు మిగతా 2లో..

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



మిగతా 2లో..

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

హైదరాబాద్,మార్చి13 : తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు

- గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి13 : ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక మిగతా 2లో..

## భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

- చట్టవ్యతిరేక ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో డబ్బు వసూలు
- పలు నిబంధనలు ఉల్లంఘన కారణంగా డిఫాల్టర్ ప్రమోటర్‌గాప్రకటన
- కొనుగోలుదారులకు 60 రోజుల్లో నగదు వాపసు చేయాలని ఆదేశాలు
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రెరా అథారిటీ

హైదరాబాద్,మార్చి13 :మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ–లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు మిగతా 2లో..

# మూసీ ప్రక్షాళనను ఎప్పుడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం
- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- పదేపదే బిజెపిని విమర్శించడం అపండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్,మార్చి13 : మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై మిగతా 2లో..

## తొలి ఎఐ క్యాంపస్ కాలేజీగా బిట్స్ పిలాని

- మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ
- క్యాంపస్ నిర్మాణ ప్లాన్‌లపై చర్చ
- వేయికోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి




అమరావతి, మార్చి13 : రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు మిగతా 2లో..

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

- నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి
- రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- గ్యాస సరఫరాలో ఇబ్బందులు రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు




అమరావతి,మార్చి13 : అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈరాజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి మిగతా 2లో..

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

- ప్రమానస్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



అమరావతి,మార్చి13 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. మిగతా 2లో..

## రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

- పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు
- అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ
- సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

విజయవాడ,మార్చి13 : రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా మిగతా 2లో..

# ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌కు ప్రధాని మోడీ ఫోన్

దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారితీస్తుం డటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం నేటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్దానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో పది రోజుల వ్యవధిలో మోదీ ఆయా పశ్చిమాసియా దేశాల నేతలతో సంభాషించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు ప్రారంభమైన వేళ ఇరాన్ ప్రధాని పెజెష్కియాన్‌తో తొలిసారి మాట్లాడారు మోదీ.

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

నాగర్ కర్నూల్,మార్చి13 : రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించు కునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. దీంతో ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ–ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు

సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷–జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.దేశానికి స్వాతంత్య్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

హైదరాబాద్,మార్చి13 : ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తొలి ఎఐ క్యాంపస్ కాలేజీగా బిట్స్ పిలాని

రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు. 'నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి' అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

## గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మద్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి.పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ స్జబెక్టలలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

## మూసీ ప్రక్షాళనలను ఎప్పుడూ వ్యతిరేకించలే

పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్టను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

## అమరావతి నిర్మణాలు మరింత వేగవంతం

సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷–లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్సులో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్–64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

# రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు

గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తాను రైతు బిడ్డనని.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రైతు కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండ కూడదనే తన ఆలోచన, తపన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బ్జడెట్ పెట్టించామని చెప్పారు. కృష్ణాజిల్లాలో నీళ్లు ఆలస్యంగా రావడం వల్ల తుఫాన్‌తో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందన్నారు. ఏపీ ఇమేజ్ దెబ్బ తిందని.. పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోయేలా చేశారన్నారు. ఇరవై నెలల్లో ఒక్కో సమస్యను పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇన్ని సమస్యలు ఉన్నా.. మీకు న్యాయం చేసిన ప్రభుత్వం ఎన్డీఎ ప్రభుత్వమని ధైర్యంగా చెబుతున్నానన్నారు. 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు వేశామని పేర్కొన్నారు. ÷–రకృతి విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని.. రూ. 300 కోట్లు నష్ట పరిహారం, రూ.500 కోట్ల ధరల స్థిరీకరణకు కేటాయించామని గణాంకాలతో సహా సీఎం చంద్రబాబు వివరించారు. పక్కనే ఉన్న తమిళనాడు కానీ.. కర్ణాటక కానీ రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. కానీ ఏపీలో రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిన ఏకైక ప్రభుత్వం.. ఎన్డీఎ ప్రభుత్వమని స్పష్టం చేశారు. పొగాకు, ఉల్లి రైతులను ఆదుకునేలా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. మోటా, కోకో పంటలు దెబ్బ తింటే.. మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి రూ.1,338 కోట్లు అందచేశామని గుర్తు చేశారు. మేము విజన్ 2047 తయారు చేశాం.. ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కల సాకారం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మనకు స్వాతంత్య్రం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. ఆ సమయానికి మన దేశం, మన రాష్ట్రం అన్ని విధాలా అగ్రస్థానంలో ఉండాలని ఈ సందర్బంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు. కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం మరియు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమంలో, ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్–2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములైన మరో శ్రీ భారతి అనే సంస్థను సైతం ప్రమోటర్లుగా పరిగణిస్తూ, ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా ఈ నగదును చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ వ్యవహారంలో చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 'డిఫాల్టర్ ప్రమోటర్'గా ప్రకటించడమే కాకుండా, రూ. 3,55,63,297 భారీ జరిమానాను కూడా విధించింది. గతంలో ఇవే ఉల్లంఘనలకు సంబంధించి విధించిన రూ. 1,18,54,432 కోట్ల జరిమానాకు ఇది అదనమని పేర్కొంది.రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో 'ప్రీ–లాంచ్' ఆఫర్లు లేదా స్కీమ్‌లు చట్టం ప్రకారం పూర్తిగా నిషేధమని, అటువంటి పథకాల్లో పాల్గొనవద్దని కొనుగోలుదారులను తెలంగాణ రెరా హెచ్చరించింది. ఇటువంటి స్కీమ్‌ల ద్వారా రియల్ ఎస్టేట్ చట్టం ద్వారా లభించే కీలక రక్షణలను కొనుగోలుదారులు కోల్పోతారు. ముఖ్యంగా, రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టు నిర్మాణంలో అథారిటీ పర్యవేక్షణ ఉండదు. ఎ÷–లానింగ్ అథారిటీ వద్ద ప్రాజెక్టు విస్తీర్ణంలో 10? విస్తీర్ణాన్ని మార్టిగేజ్ (తనఖా) చేయడం ద్వారా లభించే నియంత్రణ రక్షణలు, మరియు రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్టులకు వర్తించే 'ఎస్క్రో' ప్రత్యేక బ్యాంకు ఖాతా నిబంధనల వంటి ఆర్థిక భద్రతలను కూడా కొనుగోలుదారులు పొందలేరని పేర్కొన్నది. అందువల్ల, కొనుగోలుదారులు ఏదైనా లావాదేవీ చేసే ముందు, సదరు ప్రాజెక్టు యొక్క రిజిస్ట్రేషన్ ను అధికారిక పోర్టల్ లో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని అథారిటీ స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## రాహుల్..అపరిపక్వ విపక్షనేత !

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉ ండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హార్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గోవిందరావుపేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించి, అందరూ రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు ఇతర సిబ్బంది సమయానికి సమయపాలన పాటిస్తున్నారా లేదా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారా లేదా అనే అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు ఇతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ప్రజలు వేచి ఉండే పరిస్థితి రాకూడదని సూచించారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో అత్యవసర మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఫార్మా స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఫార్మసిస్ట్‌ను సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగమైన అయినా పరికరాలను తొలగించాలని, ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి వార్డులు, వాష్‌రూమ్‌లను నిరంతరం శుభ్రం చేయించాలని, వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు.

## కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు : మెడికవర్ వైద్యులు




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర): కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉందని మెడికవర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... శరీరానికి తగినంత నీరు తీసుకోకపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు తయారవుతాయని, స్టోన్ చిన్న సైజులో ఉంటే ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల స్టోన్ పడిపోయే అవకాశం ఉందన్నారు. కిడ్నీలో రాళ్లు తయారై రెండు మూడు వారాలకంటే ఎక్కువ సమయం ఉండడం, నొప్పిని తట్టుకునేందుకు పెయిన్ కిల్లర్స్ వాడడం, బీపీ, షుగర్ కంట్రోల్‌లో లేకపోవడం, వంశపారంపర్యం వంటి కారణాలతో కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా సర్జరీతో స్టోన్ తొలగించుకోవాలన్నారు. కిడ్నీ అంటే ఓన్లీ యూరిన్ పాస్ చేసేది మాత్రమే అనుకోవడం పొరపాటని, కిడ్నీ బీపీ కంట్రోల్ చేసేందుకు, రక్తం తయారు చేసేందుకు సహకరిస్తుందన్నారు. చిన్న వయస్సులో బీపీ వచ్చిందంటే అది కిడ్నీ పనితీరు సరిగా లేకపోవడమే కారణంగా చెప్పవచ్చన్నారు. కిడ్నీ సమస్యలు ఉన్న వారు ప్రారంభదశలోనే చికిత్స తీసుకుంటే నయం అవుతుందన్నారు. చాలా మంది కిడ్నీ డ్యామేజ్ స్టేజీలో వైద్యం కోసం వస్తున్నారని, అలాంటి వారిలో 50 శాతం మందికి దయాలసిస్ అవసరమవుతుందన్నారు. దయాలసిస్‌కు భయపడాల్సిన పనిలేదని, 10 సంవత్సరాల వరకు కిడ్నీని కాపాడవచ్చన్నారు. కిడ్నీ పూర్తిగా చెడిపోతే ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే మార్గమన్నారు. ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో 20-25 సంవత్సరాల వరకు ఇబ్బంది ఉండదన్నారు. రెడ్ మీట్ తక్కువగా తినడం, ధూమపానం, మద్యపానం మానేసి, తగినంత నీరుతాగడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యలు దరిచేరవని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ పల్లవి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, హరీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేడి నీటితో గాయాలకు గురైన బాలికకు శాఖపరమైన సహాయం అందిస్తాం

## -జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర ): అంగన్వాడి కేంద్రంలో గుడ్లు ఉడకబెట్టి నా వేడి నీటిలో పడి గాయాల పాలైన బాలికకు బాలికకు శాఖపరమైన సహాయం అందిస్తామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం తెలిపారు. ఈ సంఘటనకు బాధ్యులైన అంగన్వాడి టీచర్, అంగన్వాడీ హెల్పర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేడి నీటిలో పడి గాయాలైన చిన్నారి సాయి శ్రీ వయస్సు 38 నెలలు, బాలాజీ తాండ, బాలనగర్ (మండలం)కి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా కావాల్సిన సహాయం అందిస్తున్నామని, ఆకార్ ఆశ ఆసుపత్రి కూకట్పల్లిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని మిషన్ వాత్సల్య పథకం గ్రూపా ప్రకారం తక్షణ ఉపశమనం క్రింద ఏరూపాయలు:25000/- జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి చర్యలు తీసుకుంటున్నాము. చిన్నారి సాయి శ్రీ కి వైద్యం అందిస్తున్న ఆసుపత్రులలో మోరల్ సపోర్ట్ కోసం రోజు ఒక సూపర్వైజర్ / సోషల్ వర్కర్ ను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు

## మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు



ఖమ్మం, మార్చి - 13 ( విజన్ ఆంధ్ర): ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు. మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌలిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి: సీపీఎం



మల్కాజిగిరి, మార్చి 13,(విజన్ ఆంధ్ర): పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించ, గ్యాస్ సరఫరాను వెంటనే మెరుగుపరిచి ప్రజలకు చేరవేయాలని మల్కాజ్గిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తాలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా గుంటి లక్ష్మణ్ మాట్లాడు ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా భారతదేశంలోని అనేక నగరాల్లో పల్లెల్లో ఎల్పిజి సరఫరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని, దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. యుద్ధం వల్ల మన దేశానికి వచ్చిన నష్టం ఏమీ లేదని మా వద్ద సంవత్సరానికి సరిపడా గ్యాస్ నిలువ ఉన్నది ప్రధాన మంత్రి మోడీ చెప్పారని, మరీ ఈ గ్యాస్ సమస్య ఎందుకు వచ్చిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కాకముందు గ్యాస్ ధర రూ 600లకు ప్రజలు కొనుగోలు చేశారని, ఇప్పుడు రూ 1000లకు చేరిందన్నారు. సడన్ గా సిలిండర్ల వాడకం పై గడువు పెంచడం దురదృష్టకరం, ప్రస్తుతం గ్యాస్ బుక్ చేస్తే మినిమం 20 రోజులు ఆవుతుండటం తో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి వంట గ్యాస్ ధరలతో బాధ పడుతున్న ప్రజలకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సినియర్ సిపిఎం పార్టీ నాయకులు నారాయణ రెడ్డి, సిపిఎం పార్టీ మాజీ కౌన్సిలర్ లీలావతి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి మహిళలకు న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, ఐద్వా నాయకు రాలు మంగ, డివైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయ కుడు సాయినాథ్ మరియు మోహన్,యాదగిరి, దేవమ్మ, చిన్నమ్మ, రేణుక, ఎల్లమ్మ పాల్గొన్నారు

## టెక్రియాల్‌లో నిర్వహిస్తున్న శానిటేషన్ ను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. అనంతరం సదాశివ నగర్ క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, ఈరోజు సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, శ్రీనివాస్, ఛైర్ప ర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన

## రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): జడ్చర్ల పట్టణం బాదేపల్లి లో నూతనంగా నిర్మించిన జడ్చర్ల పురపాలక సంఘం కార్యాలయం భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఛైర్పర్సన్, మున్సిపల్ అధికారులకు, జడ్చర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బి. ఆర్.యస్ పాలనలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో నెట్టారని, ఆ అప్పులకు ప్రతి సంవత్సరం సుమారు 75,000 కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటునప్పటికీ , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ₹500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు ₹500 ప్రోత్సాహకం, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇవే కాకుండా ఇంకా అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉందని ఆయన అన్నారు. దానికి ప్రజల మద్దతు కావాలని అన్నారు. గత సర్పంచ ఎన్నికల్లో, అలాగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని మరొక్కసారి వారి విశ్వాసాన్ని మా పార్టీ మీద చూపారు. అదే ప్రోత్సాహంతో మా ప్రభుత్వం గ్రామాలలో పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అందేలా చేయడానికి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అట్టడుగు పేద ప్రజలకు సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, పురపాలక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణా రావు , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి (DPO), జడ్‌పి సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కొనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

కుంటాల మార్చ్ 13, (విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన కుంటాలలో స్థానిక ఆదర్శ పాఠశాలను సందర్శించిన డిఐఈఓ పరశు రాం కుంటాల తహసిల్దార్ ఆడే కమల్ సింగ్, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్ ఎత్రాజ్ రాజు అన్నారు రేపటి నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు డిఐఈఓ పరుశురాం తహసిల్దార్ ఆడే కమల్ సింగ్ సూచించారు



# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలి

**ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి**
**ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేయాలి**
**అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.ఎస్ తాడ్వాయి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలపై చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఆలయ రిలేయింగ్ ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో స్వయంగా భాగస్వామ్యం కావాలని గ్రామపంచాయతీ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టిన అందరూ గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లల ఎత్తు, బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని, పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రీ-స్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు.

## సోషల్ మీడియా దృష్ ప్రచారాలను నమ్మొద్దు

**పేదల పక్షమే మంత్రి పొంగులేటి**
**రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి**



హైదరాబాద్,విజన్ ఆంధ్ర (13): ఖమ్మం జిల్లాలో జరిగిన భూ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తుందని, బాధితులకు అన్న మాట ప్రకారమే పట్టాలు ఇవ్వ బోతున్నామని. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడు పేదల పక్షం నిలుస్తాడని పిడమర్తి రవి మాట్లాడుతూ, ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేసే విమర్శలను ప్రజలు పట్టించు కోవద్దని సూచించారు, ఇందిరమ్మ కళలు కన్నా రాజ్యంలో పేదవాడికి ఏలోటు రాకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాలు చేసి ప్రజల్లో విశ్వాసం కోల్పోతారని, ఏడాదిలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టించి తీరుతామని అన్నారు

## నేషనల్ హైవే పై ఉన్న దాబాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అధికారుల ద్వారా అడ్లూర్ శివారులో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హైవే పైన ఉన్న అన్ని డాబా హోటళ్లకు పంచాయతీ కార్యదర్శులు (గ్రాం) నోటీసులు జారీ చేసి, వారికి సంబంధిత లైసెన్సులు ఉన్నాయా లేదా, అలాగే నేషనల్ హైవే అధికారుల అనుమతి తీసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలని ఆదేశించారు.ప్రయాణికులు , ప్రజలు నేషనల్ హైవే పైన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్, ఫుడ్ వేస్టేజ్, పేపర్ వేస్టేజ్ వంటి చెత్తను వేయకుండా రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ గవిజ్ఞప్తి చేశారు. ఈ దిశగా గ్రామపంచాయతీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లను పంచాయతీ కార్యదర్శులు ఎంపీఓ , ఎంపీడీవోలు సంయుక్తంగా తనిఖీ చేసి, నేషనల్ హైవే అనుమతులు , గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని ఆదేశించారు. హోటళ్ల నుండి వచ్చే చెత్తను రోడ్డుపై వేస్తే సంబంధిత గ్రామపంచాయతీలు అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఐరిష్ ట్రయల్ వేడుకను ప్రారంభించిన ఆర్సీ



హైదరాబాద్, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : స్నేహం, అనుబంధం, సంగీతం వంటి అంశాలతో తన సరికొత్త బ్లెండ్ ఐరిష్ ట్రయల్‌ను నగరంలో రాయల్ ఛాలెంజ్(ఆర్సీ) ప్రారంభించినట్లు డయాజియో ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రుచిరా జైట్లీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటరాక్టివ్ షోకేస్ జోన్‌లు, బ్రాండెడ్ పబ్ గేమ్‌ల నుండి లైవ్ ఐరిష్ సింగాలాంగ్ ప్రదర్శనలు, ప్రత్యేకమైన కాక్టెయిల్స్ వరకు అనేక అంశాలు ఇందులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ వేడుకలో ఐరిష్ కాఫీ, ఐరిష్ ఓల్డ్ మెయిడ్, ఐరిష్ బక్, ఐరిష్ సోర్, పికిల్డ్ ట్రయల్ వంటి రకరకాల ఈ డ్రింక్స్ బ్లెండ్ వైవిధ్యతను, దానిలోని మృదుత్వాన్ని చాటి చెప్పాయని తెలిపారు. ఇటీవల కాలంలో వినియోగదారులు కొత్త రకమైన, అంతర్జాతీయ స్థాయి అనుభవాలను కోరుకుంటున్నారని తెలిపారు. ఆర్సీ ఐరిష్ ట్రయల్‌తో తన ప్రీమియం ఉత్పత్తులను అంతర్జాతీయ శైలిని భారతీయ వినియోగదారులకు పరిచయం చేస్తుందని తెలిపారు. భారత దేశంలో ఐరిష్ ను ఆస్వాదించే విధానంలో ఈ బ్లెండ్ ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందన్నారు.

## వరంగల్ నగరం మత సామరస్యానికి ప్రతీక..

**ఫాతిమా మాత ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి..**
**ఫాతిమా ఫీస్ట్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ): ఫాతిమా నగర్ చర్చి లో నిర్వహించిన ఫాతిమా మాత మహోత్సవ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, క్రైస్తవ మత పెద్దలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ నగరం అనేది ఎప్పటి నుంచో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించడం వరంగల్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజం లో సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో కాథలిక్ క్రైస్తవులు నిర్వహించే ఫాతిమా మాత మహోత్సవం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతుం దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని, భక్తులందరికీ ఫాతిమా మాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్,మాజీ కార్పొరేటర్ అబూబకర్,సీనియర్ నాయకులు హ్ పాల్ ఆనంద్,కార్డినల్ పూనా అంతోని,విశ్రాంత బిషప్ జోసెఫ్,పాలనాధికారి ఫాదర్ విజయపాల్, ఫాతిమా చర్చి గురువుకు మర్రెడ్డి స్థానిక క్రైస్తవ మత పెద్దలు, చర్చి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## సీతారామ టాకీస్‌కు 87 వసంతాలు



ఇల్లందు, మార్చి 13 (విజన్ ఆంధ్ర): ఇల్లందు ప్రాంతంలోని ప్రజలకు వినోదాన్ని అందించడానికి భారతదేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే 1939 లో టి. సీతారామసేట్ ప్రొప్రయిటర్ గా 'రాధాకృష్ణ మహల్' పేరుతో సినిమా టాకీస్ ను స్థాపించారు. ఆయన తదనంతరం ఈ థియేటర్ పేరు 'సీతారామ టాకీస్' గా రూపాంతరం చెందింది. ఇల్లందులో గల అతి ప్రాచీనమైన సీతారామ సినిమా టాకీస్ కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలియజేశారు. అప్పట్లో చలనచిత్రాలను ప్రదర్శించేవారు కానీ వాయిస్ లేక అవి మూగ సినిమాలు( మూకీ )గా ఉండేవి. థియేటర్లో తెరపై చలనచిత్రం ప్రదర్శితమౌతుంటే ఒక వ్యక్తి ఆ సినిమాకు సంబంధించిన కథను చెబుతుంటే ప్రేక్షకులు గ్రహించేవారు. అంతేకాక ఆ చలనచిత్రానికి సంబంధించిన కథను చిన్న పుస్తక రూపంలో ప్రచురించి ప్రేక్షకులకు అందించేవారు. తరువాత కాలంలో శబ్దాలతోపాటు చిత్రాలు ప్రదర్శించబడేవి. ఆధునిక కాలంలో స్టీరియోఫోనిక్ సౌండ్, 6 ట్రాక్ సౌండ్, డిజిటల్ ట్రాక్ సౌండ్ సిస్టం రావడంతో చలనచిత్రవీక్షణ విశేష ప్రేక్షకాదరణ పొందింది. ఈ సినిమాటాకీస్ కు సీతారామ్ తోత్ల తరువాత సత్యనారాయణ తోత్ల ప్రొప్రయిటర్ గా ఉన్నారు. 87 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ థియేటర్లో ప్రదర్శించబడిన అనేక చిత్రాలు ప్రజల విశేష ఆదరణను పొందాయి. స్థానిక మెయిన్ రోడ్డుకు పక్కనే ప్రేక్షకులకు అందుబాటులో గల ఈ సినిమా టాకీస్ ప్రజలలో ఎంతో పేరు పొందింది. అప్పట్లో కేవలం చలనచిత్రాలు మాత్రమే వినోద సాధనంగా ఉండేవి. ఒక చిత్రాన్ని సినిమా హాల్లో చూడటం ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. ప్రజల అభిమాన థియేటర్ సీతారామ టాకీస్ లో ప్రదర్శించబడిన అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ప్రేక్షకులస్మృతిలో నేటికీ సజీవంగా ఉన్నాయి. లవకుశ , పాండవ వనవాసం , జ్వాలాద్వీప రహస్యం , చిక్కడు దొరకడు , గుండమ్మ కథ , మిస్సమ్మ లాంటి అపురూప చిత్రరాజాలు నేటికీ అజరామరాలు. చరిత్ర పునరావృతమౌతుందని అంటారు. రానున్న కాలంలో ప్రేక్షకులు సినిమాహాళ్ళను తిరిగి ఆదరిస్తారని , ఆ స్వర్ణయుగం త్వరలో మనముందు ఆవిష్కృతం అవుతుందని ఆకాంక్షిద్దాం.

## కామారెడ్డి బాలసదనంలో బాలికల అదృశ్యం

కామారెడ్డి జిల్లా బ్యూరో మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): బాలసదనం నుంచి ఇద్దరు బాలికల అదృశ్యం.. కామారెడ్డిలో ఘటన జరిగింది. పట్టణంలో అమ్మాయిల అదృశ్యం కలకలం రేపుతోంది. ఇటీవల ముగ్గురు అమ్మాయిలు అదృశ్యమై కన్నతండ్రే చెరువులో తోసి హతమార్చిన ఘటన మరువక ముందే బాలసదనం నుంచి ఇద్దరు బాలికల అదృశ్యం ఘటన సర్వత్రి చర్చనీయాంశమైంది. అధికారుల నిర్లక్ష్యం కారణమా, లేక? సిబ్బంది చేతివాటమా? అని తెలియాల్సి ఉంది?

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

కామారెడ్డి బ్యూరో మార్చి 13( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంచనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల అధ్యక్షులు అనంతరెడ్డి గ్రామ సర్పంచ్ జనగామ నరేష్, దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య . కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో అంచనూరు గ్రామంలో 26 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మొదటిగా ఇందిరమ్మ ఇల్లు బీమరి విజయ - నరేష్ ల గృహప్రవేశంని కి వెళ్లి దంపతులకు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ బట్టలు వస్త్రాలు ఇవ్వడం జరిగినది. తీగల తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ ఇంతకుముందు ఎడ్ల కట్ట వాగు పొంటి ఇండ్లు ఉంటే వరదలకు కొట్టుకుపోతుంటే వారి బాధలు గుర్తుచేసుకొని మహమ్మద్ షబ్బీర్ అలీ 50 ఇండ్లు రోడ్డు వైపు కట్టించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంచనూర్ పట్టణ అధ్యక్షులు నరేష్, గోపాల్ రెడ్డి, దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు, నల్ల శ్రీనివాస్ ,షమ్మీ, స్వామి గౌడ్, సుమన్, రామ్ రెడ్డి, అబ్రబోయిన రాజేందర్, నిమ్మ బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు గ్రామ పాలకవర్గం సభ్యులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- పరీక్ష కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు అమలు**
**- జిల్లా ఎస్పీ డి.జానకి**




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ బంధోబస ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రజలు గుంపులుగా చేరడంపై నిషేధ ఆజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ మేరకు సెక్షన్ 163 దీబీయూ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) ప్రకారం పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఆ ప్రాంతాలలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజేలు ఉపయోగించి ఊరేగింపులు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసరాలలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు మరియు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు.

## 'బిజినెస్ భూషణ్' అవార్డు అందుకున్న మలబార్ గ్రూప్ చైర్మన్




హైదరాబాద్, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : 2026 సంవత్సరానికి గానూ ప్రతిష్టాత్మక 'బిజినెస్ భూషణ్' అవార్డును మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చేతుల మీదుగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ అందుకున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎం.పి.అహమ్మద్ ప్రపంచ ఆభరణాల రిటైల్ రంగ రూపును, సమాజాన్ని విస్తృతంగా మార్చడంలో తన దూరదృష్టి గల నాయకత్వం, పోషించిన కీలక తోడ్పాటుకు గుర్తింపుగా 'లోక్‌మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2026'లో ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ భూషణ్' అవార్డుతో సత్కరించబడ్డారని తెలిపారు. లోక్‌మత్ మీడియా గ్రూప్ ద్వారా ప్రతిష్టాత్మకమైన గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, లోక్‌మత్ చైర్మన్ విజయ్ దర్డాతో పాటు మంత్రులు, అధికారులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైనట్లు చెప్పారు. ఎం.పి.అహమ్మద్ మాట్లాడుతూ ఈ గుర్తింపు మొత్తం మలబార్ కుటుంబ సమిష్టి అంకితభావాన్ని, ఏళ్ల తరబడి తమ కస్టమర్లు తమపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

## బాలుడి కడుపులోంచి రాగి నాణెం తొలగించిన వైద్యుడు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 13,(విజన్ ఆంధ్ర): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన ఆయన్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు అయాన్ అనుకోకుండా రాగి నాణెమును మింగడం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. వేంటనే ఆబాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు నవీన్ ఆడెపు ఎండోస్కోపీ ద్వార బాలుడి కడుపులో ఉన్న రాగి నాణెము ను బయటకు తీశారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చు కున్నారు.బాలుడి తల్లిదండ్రులు వైద్యులు నవీన్ ఆడెపు కు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యులు నవీన్ ఆడెపు మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఎటువంటి ఆటవస్తువులు ఇవ్వకూడదని, వారిపట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు.

## రైతులకు ఎరువులను సమయానికి అందించాలి : 'జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ అమలు

## నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 13 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ (144 సెక్షన్) యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# పదిలో విద్యార్థులు 100-శాతం ఉత్తీర్ణత సాధించాలి




నారాయణపేట, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జాజాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అన్నారు. శుక్రవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు హాల్ టికెట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవలెను పాఠశాలలో అందరూ విద్యార్థులు ఉత్తీనులై పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవాలని జిల్లాస్థాయిలో మొదటి రెండు స్థానాల్లో ర్యాంకులు సాధించాలని పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు వెళ్లాలని సూచించారు. సమయానికి నిద్రించాలని సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ భాను ప్రకాష్ మధుసూదన్ రావు లక్ష్మణ్ శ్రీదేవి ప్రతాప్ నరసింహ నర్సింలు రఘురాం రెడ్డి శిరీష వెంకటేష్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న షబే ఖదర్ వేడుకలను విజయవంతం చేయండి

**- బజ్మే ఖాద్రియ కాజ్మియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ, మజీద్ కమిటీ అధ్యక్షులు గౌస్**



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 13 (విజన్ ఆంధ్ర ):పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం పాత ఈద్గా సమీపంలోని మస్జిద్ బా ఆలే మజ్బూర్ ఆవరణంలో ఈనెల 18వ తేదీన రాత్రి 9 గంటలకు జరిగే జల్సాయే షబే ఖదర్ వేడుకలను విజయవంతం చేయాలని బజ్మే అంజుమనే ఖాద్రీయ కాజ్మియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ, మజీద్ కమిటీ అధ్యక్షులు గౌస్ తెలిపారు. శుక్రవారం మజీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన షహాజాదే గౌసే ఆజమ్ సయ్యద్ ఆలే మహ్మద్ షబ్బర్ పాష ముఖ్య అతిథిగా హాజరై ధార్మిక ప్రసంగం చేస్తారని తెలిపారు. అదే విధంగా కొత్తకోటకు చెందిన మౌలానా అబిద్ హుస్సేన్ కూడా ప్రసంగిస్తారని తెలిపారు. వేడుకల్లో పాల్గొనే వారి కోసం ఇఫ్తారు విందు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మతపెద్దల ప్రసంగాలను వీక్షించడానికి ప్రత్యేక ఎల్సీడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో హాఫిజ్ హాఫిజుద్దీన్ అష్రఫీ, అన్వర్ నక్షబంది, ఖాజా మైనద్దీన్ అడ్వకేట్, షేక్ మోసీన్, యూసుఫ్, సమీర్, రిజ్వాన్, మిర్జా జాకీర్అలీబేగ్, మహ్మద్ షఫీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

సత్తుపల్లి,మార్చి13(విజన్ ఆంధ్ర) : సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని భీమవరం గ్రామశీలో ప్రజలు తమ చిన్నారులను గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గడప గడపకు తిరిగే విన్నూత్న కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల నమోదు కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని శుక్రవారం బడిబాటలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు స్పష్టం చేశారు.భీమవరం గ్రామ సర్పంచ్ వశీట్లా రమేష్, ఉపసర్పంచ్ కొండపల్లి రాంబాబు,8 వవార్డు సభ్యులు వంట్లా రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చీకటి చైతన్య తో కలిసి యంపి యుపిఎస్ భీమవరం పాఠశాల ఉపాధ్యాయులందరు గ్రామంలోని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను, మౌలిక వసతుల గురించి వివరించి వారి పిల్లలను యంపి యుపియస్ భీమవరం పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు.బడిబాట విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# 8 ఏళ్ల బాలుడి దవడ వాపు అరుదైన క్యాన్సర్గా వ్యాధి

## విజయవంతంగా చికిత్స అందించిన యశోద హాస్పిటల్స్ డాక్టర్ల బృందం

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 (విజన్ ఆంధ్ర): సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎనిమిదేళ్ల బాలుడికి అరుదైన క్యాన్సర్గా తీవ్రమైన దవడ క్యాన్సర్కు వచ్చింది .సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు ఆ బాలుడు గత రెండు నెలలుగా కుడివైపు దవడ వాపు, స్వల్ప నొప్పితో బాధపడుతున్నాడు. పరిక్షించినప్పుడు కుడి దవడపై సుమారు 4 ఐ 5 సెంటీమీటర్ల గట్టి వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వేరే చోట చేసిన ప్రాథమిక పరీక్షలు మరియు బయాప్సీలో అది 'ఒడోంటోజెనిక్ ఫైబ్రోమా' అనే అరుదైన కానీ ప్రాణాపాయం లేని కణితిగా తేలింది. యశోద హాస్పిటల్స్ లోని మల్టీడిసిప్లినరీ ఆంకాలజీ బృందం ఈ కేసును మరింత క్షుణ్ణంగా పరిశీలించగా పరిస్థితి చాలా సంక్లిష్టంగా ఉందని అర్థమైంది. ఎంఆర్ఐ ఇమేజింగ్లో కుడి దవడ ఎముక దెబ్బతినడంతో పాటు, ఆ కణితి పక్కనే ఉన్న కండరాల కణజాలానికి కూడా వ్యాపించినట్లు గుర్తించారు. దీనిని పరిగణనలోకి తీసుకుని, సర్జన్లు 'రైట్ హెమీ-మ్యాండిబ్యులెక్టమీ' శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించారు. ముఖ ఆకృతి దవడ పనితీరు దెబ్బతినకుండా 'ఫిబులార్ గ్రాఫ్ట్', ప్లేట్ సహాయంతో దవడను పునర్నిర్మించారు.

తొలగించిన కణితిని హిస్టోపాథాలజీ పరీక్షకు పంపగా, అది దవడ ఎముక లోపల వచ్చే అత్యంత అరుదైన మాలిగ్నెంట్ క్యాన్సర్ అయిన 'ఇంట్రాసోసియస్ స్పిండిల్ సెల్ రాబోమియోసార్కోమా' అని నిర్ధారణ అయింది. సాధారణంగా పిల్లల్లో వచ్చే మృదు కణజాల సార్కోమాలో రాబోమియోసార్కోమా ఒకటి, కానీ దవడ ఎముకలో ప్రాథమికంగా ఇది రావడం చాలా అరుదు.యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ మాట్లాడుతూ...., "పిల్లల్లో దవడ కణుతులు చాలా అరుదుగా కనిపిస్తాయి అని ఆయన




పేర్కొన్నారు. కొన్నిసార్లు చిన్నపాటి బయాప్సీలలో ఇవి సాధారణ కణుతులుగా కనిపించి తప్పుదోవ పట్టించవచ్చు. ఈ కేసులో కూడా మొదట అది క్యాన్సర్ కాదని భావించినా, శస్త్రచికిత్స తర్వాత చేసిన పరీక్షలో అది అరుదైన రాబ్డోమియోసార్కోమా అని తెలిపారు. అందుకే పిల్లల దవడ కణుతుల విషయంలో లోతైన మూల్యాంకనం, అత్యాధునిక ఇమేజింగ్ సమగ్ర హిస్టోపాథాలజీ పరీక్షలు చాలా ముఖ్యం" అని వివరించారు. శస్త్రచికిత్స తర్వాత, క్యాన్సర్ మళ్ళీ రాకుండా ఉండేందుకు ప్రామాణిక ప్రోటోకాల్స్ ప్రకారం ఆ బాలుడికి అడ్జువంట్ కీమోథెరపీ అవసరమైతే రేడియోథెరపీ అందించనున్నారు. అరుదైన చిన్న పిల్లల క్యాన్సర్లలో సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగడం. సర్జికల్ ఆంకాలజిస్టులు, పీడియాట్రిక్ ఆంకాలజిస్టులు, పాథాలజిస్టులు రీకన్స్ట్రక్టివ్ సర్జన్ల సమన్వయంతో కూడిన చికిత్స అందించడం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

అటువంటి అరుదైన క్యాన్సర్ల చికిత్సలో సకాలంలో చేసే శస్త్రచికిత్స మరియు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో కూడిన వైద్య సేవలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వెల్లడించారు."పిల్లల్లో దవడ వాపు తగ్గకుండా వేగంగా పెరుగుతున్నా లేదా నొప్పితో కూడి ఉన్నా వెంటనే కుణ్ణంగా పరీక్షించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వాపు పరిమాణం పెరుగుతున్నా, లేదా నొప్పితో కూడి ఉన్నా, అలాగే ఇమేజింగ్ పరీక్షల్లో ఎముకలలో మార్పులు కనిపిస్తే ఖచ్చితంగా నిపుణుల సలహా తీసుకోవాలన్నారు. అరుదైన క్యాన్సర్లను గుర్తించడంలో అధునాతన పాథాలజీ మరియు మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ యొక్క ప్రాముఖ్యతను ఈ ఘటన స్పష్టం చేస్తోంది."అని ఆయన తెలిపారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ఎదిగింది.

పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన మరియు క్లిష్టమైన ప్రక్రియల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ చికిత్సా సేవలను అందిస్తోంది. అని వెల్లడించారు.హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్కు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలకేట్ మరియు హైటెక్ సిటీలలో 4 స్వతంత్ర వీటిలో మొ ఆసుపత్రులు ఉన్నాయి, 'మొత్తం 4000 టెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు మరియు పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకే అందిస్తోంది. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన స్పష్టం చేశారు.

# పది విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్



ఊట్కూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర) పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి ఎం.విజయకుమార్ అన్నారు. శుక్రవారం ఊట్కూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ఇష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తారని వారి ఆశలు నెరవేర్చడంతోపాటు మంచి మార్కులు సాధించాలనిఅన్నారు. ఎస్సీ హాస్టల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఊట్కూర్ ఎస్సీ బాలుర వసతి గృహానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలనిఅన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఆ తర్వాత చదువుకునే విద్యాభ్యాసం పై తమ వంతు సహకారం ఉంటుందన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు ప్రతి విద్యార్థి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్, వార్డెన్ వెంకటేష్ వార్డు సభ్యులు అక్షయ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రమేష్, నాయకులు బాలాంజనేయులు, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు విజయాన్ని చూసి, మీ కన్న తల్లిదండ్రులు మరువాలి

**పదినిమిషాల ముందే పరీక్ష కేంద్రాలకు వెళ్లండి**
**పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన**
**కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): కన్నవారి కలలను నెరవేర్చేందుకు.. ఉజ్వల భవిష్యత్తును పదవ తరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పరీక్షలను మంచిగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5, 17,727 ,మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పరీక్ష కేంద్రాలకు సమయానికన్నా అరగంట ముందు కచ్చితంగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో పరీక్ష రాయనున్న విద్యార్థులందరికీ ముందస్తుగా అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఉన్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని తాను పదవ తరగతి చదివే పేద విద్యార్థులందరికి దాదాపుగా 20వేల మందికి ఉచితంగా సైకిళ్లను అందించాననే విషయాన్ని గుర్తు చేశారు. దీంతో పాఠశాలకు విద్యార్థులంతా సకాలంలో వెళ్లేందుకు అవకాశం దక్కిందని చెప్పారు. అంతేకాకుండా పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తాను చెల్లించానని దీంతో వారి తల్లిదండ్రులకు కొంత ఆర్థిక భారం తప్పిందన్నారు. పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళన ఒత్తిడికి గురి కాకూడదని ఇన్నాళ్లు శ్రద్ధతో చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని మంచిగా పరీక్ష రాయాలని విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. గతేడాది పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతా పరంగా ఆరో స్థానంలో సిరిసిల్ల జిల్లా ఐదవ స్థానంలో



నిలిచిందని.. ఈసారి తప్పకుండా ఈ రెండు జిల్లాలు మొదటి,రెండవ స్థానాల్లో నిలిచి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పోలీసులు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా పరంగా ట్రాఫిక్ పరంగా ఇబ్బంది ఉండకుండా చూడాలని బండి సంజయ్ సూచించారు. విద్యార్థులను తల్లిదండ్రులు క్షేమంగా పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలో పాసై ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శత శాతం ఫలితాలు సాధించాలని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు..

**యువత రాష్ డ్రైవింగ్,త్రిబుల్ రైడ్ చేస్తే కేసులు నమోదు...**
**గంజాయి తాగిన, విక్రయించిన జైలుకే...**
**పిడిఎస్ బియ్యం విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు...**
**వైరా ఏసిపి ఎస్.సారంగ పాణి.**

వైరా, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్రమ రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి రవాణా చేయాలని అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే అట్టి ఇసుక ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఏసిపి సారంగపాణి తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ మధిర ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సతపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాష్ డ్రైవింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన లైసెన్స్ ఆర్ సి హెల్మెట్ లేకుండా రోడ్డుపై



వాహనాలు నడిపిన అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా వైరా డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన అమ్మకాలు చేపట్టిన అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు. ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వటం జరుగుతుందని ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మధిర సీఐలు మధు రమేష్ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

# ఆపరేషన్ కవచ్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**- ప్రమాదాల నివారణ కోసం నిత్యం తనిఖీలు ఉంటాయి, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి హెచ్చరించిన ఎస్పీ**



కామారెడ్డి బ్యూరో మార్చ్ 13 (డివిజన్ ఆంధ్ర): కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం రాత్రి పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది తీరును పర్యవేక్షించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాప్లిన్ డివైస్ ద్వారా 285 మందిని తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఓ డీసీఎం వ్యాను ఆపి డ్రైవర్కు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేశారు. అతడికి 210 పర్సెంటేజ్ వచ్చింది. దీంతో కేసు నమోదు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. మద్యం సేవించి బాధ్యతారాహిత్యంగా వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం తనిఖీలు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం నిరంతరం డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు. ఆపరేషన్ కవచ్ లో భాగంగా మొత్తం 305 మందిని తనిఖీ చేయగా 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం సిరిసిల్ల రోడ్డులో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో కలిసి అర్ధరాత్రి టీ, స్నాక్స్ తీసుకున్నారు. ఈ తనిఖీలలో ఏఎస్పీ చైతన్య రెడ్డి , కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, మాచారెడ్డి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, నస్రుల్లాబాద్, బాన్సువాడ ఎస్సైలు అనిల్, పుష్పరాజ్, మహేష్, రాఘవేంద్ర, రాములు సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్ర భారీ పరిశ్రమలు , ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మను కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి బ్యూరో మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): కామారెడ్డిలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ కారిడార్) కేంద్ర భారీ పరిశ్రమలు , ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మను ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చెయటమే కాకుండా జిల్లా కేంద్రంతో పాటు 7 మండలాలలో యువతకి, మహిళలకి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సంఘటితంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ గారికి విన్నవించినట్టు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యావంతులైన యువకులు, మహిళలకి కొదవ లేదని, వారిని భాగస్వామ్యం చేస్తూ పరిశ్రమలు నెలకొల్పితే ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి చెందిన ప్రాంతంగా కామారెడ్డి ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రిగారు మౌఖిక ఆదేశాలు జారీ చేసి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఇతర విభాగాల వారితో సమగ్ర విచారణ చేపడతామని మంత్రి గారు సూచించినట్టు తెలిపారు.

# వృద్ధుల కోసం అన్ని వసతులను కల్పించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలో వృద్ధుల కోసం ఏర్పాటుచేసిన డే కేర్ సెంటర్లో వారికి కావాల్సిన అన్ని వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని రామ్ నగర్ లో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ "ప్రణామ్" ను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి, అక్కడే ఉన్న పలువురు సీనియర్ సిటిజెన్ల తో మాట్లాడారు. సీనియర్ సిటిజన్లకు అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారికి ఆదేశించారు. వృద్ధులు సౌకర్యవంతంగా సమయం గడపడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సేవలను సమకూర్చాలని సూచించారు. అదేవిధంగా ఈ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ను ఉగాది నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వృద్ధులకు అవసరమైన సేవలు అందించేలా కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.



జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత పై ప్రజలు ఆందోళన పడొద్దు

**- సోషల్ మీడియాలో అపోహలు సృష్టిస్తున్న పోస్టులపై అధికార యంత్రాగం అప్రమత్తంగా ఉండాలి**

**- రాష్ట్ర సాగునీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర ): అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు..రాష్ట్రం లో పంటలు ఎండి పోకుండా సాగు నీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీ లు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. వి.సి.లో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,ఎస్.పి.డి.జానకి,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ,పౌర సరఫరాల శాఖ,ఇరిగేషన్,వ్యవసాయ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన ధర్నా




ఖమ్మం, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాది పెన్షనర్లు నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మానవహననాన్ని ఆపాలి.పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణ కు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు కార్యదర్శి టి జనార్దన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 44,45, డివిజన్లలో పర్యటించిన మేయర్ ,డిప్యూటీ మేయర్



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 13 (విజన్ ఆంధ్ర ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మేయర్ గమాల మమత డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి లు శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 22వ , 44వ, 45వ డివిజన్‌లలో పర్యటించి సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి ఈ సందర్భంగా 22,44 మరియు 45 డివిజన్‌లలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలు పార్కుల సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని, సంబంధిత అధికారులతో త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ మర్రి జ్యోతి రాఘవ రెడ్డి,44వ డివిజన్ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి 45 డివిజన్ సల్మాన్ షరీఫ్, ,23వ డివిజన్ రమేష్ రెడ్డి గారు, వర్ద రవి,సందీప్, వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు డివిజన్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ ఇండియన్ సైన్స్ ఫెయిర్‌లో రాయినిగూడెం విద్యార్థుల ప్రతిభ




ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలం రాయని గూడెం గ్రామ పాఠశాల విద్యార్థులు సదరన్ ఇండియన్ సైన్స్ ఫెయిర్ 2026 జనవరిలో కొల్లాపూర్ సంగారెడ్డి జిల్లాలో జరిగిన ట్రెడిషనల్ హెర్బల్ మెడిసిన్ అనే అంశంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది సదరన్ ఇండియన్ లెవెల్ లో స్పెషల్ బహుమతి పొందారు అందుకుగాను కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గైడ్ టీచర్ భూక్య ప్రతాప్ సింగ్ కు మంత్రి సీతక్క ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ జిల్లా మండల విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు .

## పటిష్టంగా మండలంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు

### బేతాళపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఫ్రైడే డ్రైవ్

జూలూరుపాడు మార్చి 14 (విజన్ ఆంధ్ర): జూలూరుపాడు మండలం పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించారు . ప్రతి గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు జూలూరుపాడు మండల దాదాపు అన్ని గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రతి ఒక్క ఆరోగ్య కార్యకర్త పాల్గొంటున్నారు గ్రామ సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి తిరిగి మురికి నీటి సమస్యలపై అవగాహన కల్పిస్తూ శుభ్రత ఆరోగ్యం వీటిపై ప్రజలకు వివరణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత వార్డు సభ్యులు డి రామచందర్ ఆశ వర్కర్లు జి దీవిలి జి జ్యోతి పంచాయతీ గుమ్మస్తా నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మార్చి 14(విజన్ ఆంధ్ర): కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపరిండెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుంది

### - నిశీధిలో రక్షణ కవచంలా క్షేత్రస్థాయిలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



కామారెడ్డి బ్యూరో మార్చ్ 13 విజన్ ఆంధ్ర (విజన్ ఆంధ్ర): మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుందని,నిశీధిలో రక్షణ కవచంలా క్షేత్రస్థాయిలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఆపరేషన్ కవచ్: దొంగతనాల నియంత్రణే లక్ష్యం పాత నేరస్తుల కదలికలపై పోలీసుల డేగ కన్ను.నేరగాళ్ల గుండెల్లో వణుకు ‘పాప్లిన్‘ డివైస్‌తో అనుమానితుల జల్లెడ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం.ప్రజల కంటి నిండ నిద్ర కోసం పోలీసుల పహారా సిబ్బందితో కలిసి టీ తాగుతూ ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు: జిల్లా వ్యాప్తంగా 14 కేసులు నమోదు. నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు ఎస్పీ కితాబు సిబ్బందితో ఆత్మీయ పలకరింపు.జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా, నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టించేలా కామారెడ్డి జిల్లా పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరంతర నిఘా నేత్రం ‘ఆపరేషన్ కవచ్‘. నగరం నిద్రపోతున్నా, రహదారులు నిశ్శబ్దంగా ఉన్నా.. ప్రతి మలుపులోనూ పోలీసుల పహారా ఉంటూ, అటు దొంగతనాల నియంత్రణకు, ఇటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఒక పటిష్టమైన ఆయుధంగా మారింది. ‘మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుంది‘ అనే నినాదాన్ని గుండెల్లో నింపుకుని, చీకటి ముసిరిన వేళ ప్రజల కంటి నిండా నిద్ర కోసం తమ కంటి రెప్ప వాల్చకుండా కాపలా కాసే కర్తవ్యంలో భాగంగా.. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్వయంగా అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న ‘ఆపరేషన్ కవచ్‘ తనిఖీలను ఆకస్మికంగా పర్యవేక్షిస్తూ, నిశీధిలో కూడా ప్రజలలకు భరోసాగా నిలిచారు.“ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దొంగతనాలు జరగకుండా అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ఈ తనిఖీల్లో, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా అనుమానాస్పద వ్యక్తులను “పాప్లిన్” డివైస్ ద్వారా శుక్రవారం 285 మందిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినదని, అదే విధంగా నేర చరిత్ర ఉన్నవారిని జల్లెడ పడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, అప్రమత్తంగా ఉండాలని విధుల్లో ఉన్న సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఆపరేషన్ కవచ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొత్తం 305 మందిని తనిఖీ చేయగా 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అనంతరం సిరిసిల్ల రోడ్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షిస్తూ, అక్కడే విధుల్లో ఉన్న సిబ్బందితో కలిసి ఎస్పీ టీ, స్నాక్స్ తీసుకుంటూ వారిని ఉత్సాహపరిచారు. నిశీధిలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, అలసటకు లోనవకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చివరగా, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులు మీ ప్రాణాల కోసం, ఆస్తుల రక్షణ కోసం 24/7 పహారా కాస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి,, కామారెడ్డి ఎస్హెచ్ఓ నరహరి , మాచారెడ్డి ఎస్హెచ్ఓ అనిల్, సదాశివనగర్ ఎస్హెచ్ఓ పుష్ప రాజు, ఎల్లారెడ్డి ఎస్హెచ్ఓ మహేష్, నసరూళ్ళబాద్ ఎస్హెచ్ఓ రాఘవేంద్ర, బాన్స్ వాడ యస్ఐ రాములు గ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషులు, మహిళా కార్మికుల గణాంకాలు వెల్లడించండి : ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం మార్చి 13 (విజన్ ఆంధ్ర): విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన తెలంగాణ వలస కార్మికుల గణాంకాలు, రాష్ట్రాల వారీగా డేటాబేస్ వివరాలు వెల్లడించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈ అంశాన్ని ఆయన శుక్రవారం లోక్‌సభలో లేవనెత్తారు. విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లే వలస తనిఖీ విధానం (జుజ=) పాస్‌పోర్ట్ కలిగిన భారత కార్మికుల వివరాలను ఈ-మైగ్రేట్ (వ-వీఱస్త్రతీఖ్వ) పోర్టల్ ద్వారా నమోదు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. విదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సమాచారాన్ని ఈ పోర్టల్‌లో నమోదు చేసి అవసరానికి అనుగుణంగా నవీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. లిగడిచిన ఐదేళ్లలో విదేశాలకు వెళ్లిన వారిలో 46,614 మంది పురుషులు, 858 మంది మహిళా కార్మికులు,2021లో విదేశాలకు వెళ్లిన తెలంగాణ కార్మికుల్లో 4,255 మంది పురుషులు, 120 మంది మహిళలు, 2022లో 11,790 మంది పురుషులు, 200 మంది మహిళలు, 2023లో 10,151 మంది పురుషులు, 221 మంది మహిళలు, 2024లో 9,663 మంది పురుషులు, 187 మంది మహిళలు, 2025లో 10,755 మంది పురుషులు, 130 మంది మహిళలు విదేశాలకు వెళ్ళారని, ఈ ఐదేళ్ల కాలంలో మొత్తం 46,614 మంది పురుషులు, 858 మంది మహిళలు తెలంగాణ నుంచి విదేశాలకు ఉపాధి కోసం వెళ్లినట్లు కేంద్ర మంత్రి గణాంకాలు వెల్లడించారు. విదేశాల్లో కార్మికులకు సహాయం అందించేందుకు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే భారతీయులకు సహాయం అందించేందుకు ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వసతి, అత్యవసర వైద్యం, న్యాయ సహాయం, స్వదేశానికి రప్పించడం వంటి సేవలు అందించవచ్చని వివరించారు. తమ సమస్యలను తెలియజేయడానికి వంటి ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థలతో పాటు భారత రాయబార కార్యాలయాల్లో 24 గంటల హెల్ప్‌లైన్‌లు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## సన్నబియ్యం లబ్దిదారులకు చేరేలా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ) : సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర,తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వేయింగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి నారాయణ,డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా హోంగార్డు నాగమణి అకాల మరణం తోటి హోంగార్డుల ఆర్థిక సహాయం

### బాధిత కుటుంబానికి నగదు అందజేసిన ఎస్పీ డి జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర ): విధి నిర్వహణలో గుండెపోటుకు గురై అకాల మరణం చెందిన మహిళా హోంగార్డు కుటుంబానికి తోటి హోంగార్డులు బాసటగా నిలిచారు. గత నెల 16న మహిళా హోంగార్డు నాగమణి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆమె కుటుంబానికి తోడ్పాటుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా రూ.1,01,116/- (ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) పోగుచేసి, నాగమణి కుమారుడు శ్రీనివాసులుకి జిల్లా ఎస్పీ డి.జానకి, చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తోటి హోంగార్డు కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అందరూ కలిసి పెద్ద మనసుతో సహాయం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఇలాంటి సంఘీభావం పోలీస్ కుటుంబంలో ఉన్న ఐక్యతను, మానవత్వాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. నాగమణి పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆమె కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్.ఐ. అశోక్ కుమార్, ఎం.టి.ఓ నాగేష్,ఙా= హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, స్వామి గౌడ్ తదితర హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నాగమణి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ నివాళులు అర్పించారు.


**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము**

గ్రా॥ వల్మిడి,మం॥ పాలకుర్తి,జిల్లా జనగామ -506222

సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలము

లేఖ నెం: 6/EO/SJBBSGD/2025 తేదీ: 13.03.2026

దేవాదాయ- ధర్మాదాయశాఖ,జనగామ జిల్లా,పాలకుర్తి మం॥ వల్మిడి గ్రా॥శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానము నందు శ్రీ స్వామివారి గుట్ట పైన తేది: 17.03.2026 మంగళవారం రోజున ఉ॥ 11:00 గం॥ల నుండి సీల్డ్ టెండర్- కం- బహిరంగ వేలము ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దులపై టెండర్లు కోరబడుచున్నవి.పూర్తి వివరాల కోసం దేవస్థాన కార్యాలయమును సంప్రదించగలరు.

| క్రసం. | వేలము వివరములు | డిపాజిట్ సొమ్ము | కాల పరిమితి |
|---|---|---|---|
| 1 | కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు | రూ॥1,00,000.00 | తేది:19.03.2026 నుండి 18.03.2027 వరకు |
| 2 | లడ్డు పులిహోర అమ్ముకొను హక్కు | రూ॥50,000.00 | తేది:19.03.2026 నుండి 18.03.2027 వరకు |
| 3 | కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను హక్కు | రూ॥50,000.00 | తేది:19.03.2026 నుండి 18.03.2027 వరకు |

సం/- కార్యనిర్వహణాధికారి
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము
వల్మిడి గ్రా॥పాలకుర్తి మం॥జనగామ జిల్లా

DIPR RO NO.16994-PP/CL/ADVT/1/2025-26 DT:13-03-2026

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు

- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు.
- చర్యలు కఠినంగా ఉంటాయి.
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 13 (విజన్ ఆంధ్ర) : గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని, గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీ లు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీసీ లో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, పౌర సరఫురాల శాఖ అధికారి బాల్ రాజ్, సైదులు, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివారెడ్డి పేటలో రంజాన్ కానుకలు పంపిణీ

**- ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి ( విజన్ ఆంధ్ర ) : రంజాన్ మాసంలో చేసే దానధర్మాలు అత్యంత ప్రాముఖ్యత సంతరించు కుంటాయని శివారెడ్డి పేట్ ప్రముఖ వ్యాపారవేత్త ఇక్బాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. పేదలకు సహాయం చేసే, స్వీయ-క్రమశిక్షణ పెంచుకునే పవిత్ర మాసం రంజాన్ అని ఆయన తెలిపారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల శివారెడ్డి పేట్ లో పేద ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సమయంలో దానం చేయడం ద్వారా పుణ్యఫలం బహుళరెట్లు పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సదఖా (స్వచ్ఛంద దానం), జకాత్ (తప్పనిసరి దానం) ద్వారా సామాజిక బాధ్యతను పాటిస్తారు అని ఆయన స్పష్టం చేశారు.

రంజాన్ దానధర్మాల ముఖ్య అంశాలు: జకాత్ : సంపన్నులు తమ సంపదలో కొంత భాగాన్ని (2.5%) ఏటా, ముఖ్యంగా రంజాన్‌లో పేదలకు తప్పనిసరిగా ఇవ్వాలి. సదఖతుల్ ఫితర్ (ఫీఠ్‌తీు): రంజాన్ ఉపవాసాలు ముగిసిన తర్వాత, ఈద్-అల్-ఫితర్ (రంజాన్ పండుగ) ప్రార్థనకు ముందు ప్రతి ముస్లిం కుటుంబం తమ తరపున పేదలకు ఆహారధాన్యాలు లేదా దానికి సమానమైన డబ్బు (ఫిత్రా) ఇస్తారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆర్టీసీ ప్రయాణికులకు చల్లని కబురు



సత్తుపల్లి మార్చి 13 (విజన్ ఆంధ్ర): సత్తుపల్లి నుండి హైదరాబాదు ప్రతిరోజు 6 ఏసీ బస్సులు, 17 సూపర్ లగ్జరీ బస్సులు బస్సుల టైమింగ్ వెల్లడించిన డిఎం గురిజాల లక్ష్మీనారాయణ. సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు హైదరాబాదుకు... హైదరాబాదు నుండి సత్తుపల్లి కి 6 ఏసి బస్సులు ,17 సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతిరోజు సత్తుపల్లి నుండి హైదరాబాదుకు హైదరాబాదు నుండి సత్తుపల్లికి 6 ఏసీ బస్సులు నడుపుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఏసీ బస్సుల సమయపాలన వివరాలు....సత్తుపల్లి నుండి హైదరాబాదు ఉదయం..7.45 బీహెచ్ఈఎల్,9.15 బీహెచ్ఈఎల్,10.00 బీహెచ్ఈఎల్ రాత్రి.9.00 బీహెచ్ఈఎల్ ,9.45 బీహెచ్ఈఎల్,10.30(బీహెచ్ఈఎల్).. బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లిఏసి ఉదయం.8.00,9.00,10.00 రాత్రి9.00,10.00,11.00 సత్తుపల్లి నుండి హైదరాబాదు సూపర్ లగ్జరీ సమయపాలన వివరాలు 3.40 ఎంజీబీఎస్,5.10 ఎంజీబీఎస్,6.00 బీహెచ్ఈఎల్,7.30 ఎంజీబీఎన్,8.20 బీహెచ్ఈఎల్,8.45 జీడిమెట్ల,9.40 ఈసీఐఎల్, 10.45 ఎంజీబీఎస్, మధ్యాహ్నం...12.30 ఎంజీబీఎస్,2.00 ఎంజీబీఎస్, 3.30 ఎంజీబీఎస్, సాయంత్రం. 4.00 ఎంజీబీఎస్ రాత్రిలి.9.00 ఈసీఐఎల్,9.30 బీహెచ్ఈఎల్, 10.00 బీహెచ్ఈఎల్, 10.15 జీడిమెట్ల, 10.40 గచ్చిబౌలి,11.15 లహరి స్లీపర్.

హైదరాబాదు నుండి సత్తుపల్లి సూపర్ లగ్జరీ బస్సుల సమయపాలన వివరాలు: ఉదయం 4.40 ఎంజీబీఎస్ నుండి, 5.50 ఎంజీబీఎస్ నుండి, 6 20 బీహెచ్ఈఎల్ నుండి, 7.00 ఎంజీబీఎస్ నుండి, 7.00 బీహెచ్ఈఎల్ నుండి, 7.15 జీడిమెట్ల నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 11.15 బీహెచ్ఈఎల్ నుండి,మధ్యాహ్నంలి 2.20 ఎంజీబీఎస్ నుండి, సాయంత్రం 4.15 ఎంజీబీఎస్ నుండి,6.00 ఎంజీబీఎస్ నుండి,రాత్రి 8.40 గచ్చిబౌలి నుండి, 8.45 ఎంజీబీఎస్ నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 9.20 జీడిమెట్ల నుండి,9.20 లహరి స్లీపర్ బీహెచ్ఈఎల్ నుండి, 9.40 బీహెచ్ఈఎల్ నుండి, అదేవిధంగా సత్తుపల్లి నుండి తిరుపతి మధ్యాహ్నం 3 గంటలకు, తిరుపతి నుండి సత్తుపల్లి మధ్యాహ్నం 3 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు.సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు సృష్టించవద్దు

**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ) : ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు Ramakrishna ఆయన హెచ్చరిం చారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడినందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ రాజేశ్వరి, సివిల్ సప్లయ్ అధికారి సుదర్శన్, డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ , ఇరిగేషన్,మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగే మోడల్ ఐక్యరాజ్యసమితికి చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరంశీ ఆధ్వర్యంలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల 6 నుండి 9వ తరగతి విద్యార్థులతో తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి లో జిల్లాస్థాయి మోడల్ ఐక్యరాజ్యసమితిని శుక్రవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా విద్యాధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి, అకాడ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బూత్కూరి శ్యాంసుందర్ రెడ్డి లు హాజరై కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన మోడల్ ఐక్య సమితి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితిలో ఉండే జనరల్ అసెంబ్లీ, యూనిసెఫ్, యునెస్కో మొదలైన సంస్థల ప్రతినిధులుగా విద్యార్థులు పూర్తిగా ఆంగ్లంలోనే ప్రసంగించారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మోడల్ ఐక్య రాజ్యసమితికి నామినేట్ చేశామని చల్వాయి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రంజాన్ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ






శేరిలింగంపల్లి .మార్చి 13 (విజన్ ఆంధ్ర): రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల మసీదు వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పీఏసీ చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెవవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని , రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, రాంచందర్, గౌస్ పటేల్, నిజాం, సర్వర్ మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక లారీల వేగం నియంత్రించాలి

## బీసీ జేఏసీ నాయకులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం బీసీ జేఏసీ నాయకులు తోటకూర శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ మల్లంపల్లి మండల కేంద్రంలో ఇసుక లారీలు అధిక లోడు, వేగంతో ప్రయాణం జరపడం వలన ప్రజలకు అనేక కొత్త రకమైన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో సరైన డైవర్షన్ బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు, హెచ్చరిక సూచనలు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవి లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు , లైట్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. అధిక వేగంతో సంచరిస్తున్న ఇసుక లారీలు ప్రజల ప్రాణాలకు పెద్ద ముప్పుగా తయారయ్యాయన్నారు . గురువారం అధిక వేగంతో ప్రయాణించే లారీ ట్రాక్టర్ను ఢీకొనగా ట్రాక్టర్ రెండు ముక్కలై డ్రైవర్ చనిపోయాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా లారీల వేగం తగ్గించేలా అధికారులు చర్య లు తీసుకోవాలని లేనిపక్షంలో మల్లంపల్లి మండల ప్రజల సహకారంతో తమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, మెరుగు రాజు, బిఆర్ఎస్ మండలం పార్టీ యూత్ అధ్యక్షులు మొద్రి రాజు యాదవ్, బిజెపి జిల్లా నాయకులు కత్తి హరీష్ గౌడ్, మొహమ్మద్ పాషా, కుక్కల సంపత్, పోతరాజు రమేష్, గొట్టేముక్కుల నరేష్, నవీన్, మహేష్, కార్తీక్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల అందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు

## సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ





సిద్దిపేట: తెలంగాణ రాష్ట్రం లో రేపటి నుండి జరగబోతున్న 10 వ తరగతి పరీక్షలు సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పూజలు హరికృష్ణ గారు..మీ కష్టానికి తగిన ఫలితం రావాలని కోరుకుంటున్నాను. ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, విద్యా వనరులు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, భద్రత వంటి ఏర్పాట్లు చేసి విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోంది.

మీ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి గర్వకారణం కావాలని ఆశిస్తున్నాను. అందరికీ అల్ ది బెస్ట్. విజయమే మీ సొంతం.

# ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) లో భాగంగాహౌ2025హౌటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలసి వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులకు ఐడి కార్డుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలియజేయాలని కూడా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటివరకు 67 శాతం పూర్తయ్యిందని తెలిపారు. త్వరలోనే పెండింగ్ పనిని పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వనపర్తి మండలంలో మ్యాపింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం చూపే బూత్ లెవెల్ అధికారులకు నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే వారి జీతాలను నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా మ్యాపింగ్ ప్రక్రియ వేగం పెంచి పురోగతిని మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డి సెక్షన్ సూపరింటెంట్ మదన్, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది రాజేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాపై ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు

**అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు**
**చర్యలు కఠినంగా ఉంటాయి**
**జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి**
**రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ములుగు మార్చి 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్లో అన్నారు. అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

అనంతరం కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ........

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలకు అవసరమైన మేరకు స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అలాగే జిల్లాలో రైతులకు సరిపడిన సాగునీరు అందుబాటులో ఉందని చెప్పారు. అసత్య ప్రచారాలను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెటింగ్ చేసిన సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, ఇరిగేషన్ ఈ ఈ అప్పలనాయుడు, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



గద్వాల మార్చి 13 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల్ మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థకు చెందిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, డి.లక్ష్మణ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులు , సేవల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నకిలీ వస్తువులు, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసినప్పుడు వినియోగదారులకు ఉన్న న్యాయపరమైన హక్కులు, వాటి రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వినియోగదారుల కమిషన్ గురించి వివరించారు. అలాగే వినియోగదారుల సంరక్షణ చట్టం ప్రకారం వినియోగదారులకు ఉన్న హక్కులు భద్రతా హక్కు, సమాచారం పొందే హక్కు,ఎంపిక హక్కు, వినిపించే హక్కు, పరిహారం పొందే హక్కు, వినియోగదారుల విద్య హక్కు గురించి గ్రామ ప్రజలకు సవివరంగా తెలియజేశారు. ఎవరైనా మోసపూరిత వ్యాపారాలకు గురైతే వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సర్పంచ్ సంజీవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధం ఐన అను ఫర్నిచర్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి.మార్చి 13 (విజన్ ఆంధ్ర): చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిన విషయం తెలియగానే సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించిన పి ఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధం అవడం దురదృష్టకరం అని, చాలా బాధాకరమైన విషయం అని, ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు కానీ, ఆస్తి నష్టం జరిగినది అని తెలిపారు. ఎండకాలంలో అగ్నిప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని , కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండలాని, వాణిజ్య భవనాలు, వ్యాపారస్తులు అగ్నిప్రమాదాలు సంభవించకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అధైర్య పడవద్దు అని , తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అను ఫర్నిచర్ అధినేత రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి , రవీందర్ రావు, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నరేందర్ బల్లా, యశవంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో సిలిండర్లకు కొరత లేదు

**గృహావసరాలకు, విద్యాలయాలకు,ఆసుపత్రులకు ఎల్.పి.జి సరఫరాలో లోటు రానివ్వము**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఇరాన్ పై యుద్ధం, హర్మూజ్ గుండా రావాల్సిన చమురు నౌకలు ఆగిపోవడం వంటి సమస్యల వల్ల ఎల్.పి.జి సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలెండర్ల సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకునేందుకు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిలిండర్ల వినియోగం, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహావసరాలకు వాడే సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇరిగేషన్ పై సమీక్షిస్తూ రబీ పంటలు కోతలు పూర్తి అయ్యే వరకు రైతులకు సాగు నీటి సమస్య అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు తాగునీటికి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోరు బావుల పై ఆధారపడిన రైతులకు విద్యుత్ సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంట సాగు మాత్రమే చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. ముఖ్యంగా పామాయిల్ పంటల సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రస్తుతం వనపర్తి జిల్లాలో గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి, ఇరిగేషన్ సి. ఈ . నాగేందర్, ఎస్.ఈ. చంద్రశేఖర్, ఈ. ఈ కేశవ రావు, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, ఈ. ఈ మిషన్ భగీరథ యం.డి. అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం లు గర్భం దాల్చిన స్త్రీల వివరాలను నమోదు చేసుకోవాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ




మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని ఏఎన్ఎంలు గర్భం దాల్చిన స్త్రీల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. శుక్రవారం ప్రమాద లక్షణాలు గల గర్భిణీలను గుర్తించి,సమగ్ర ఆరోగ్య సేవల నిర్వహణ"పైన జిల్లాలోని ఏ.ఎన్.ఎమ్ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డా. శివకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (GGH) ఆడిటోరియంలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్య శాఖధికారి డా. కృష్ణ , GGH మెడికల్ సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరాతో కలిసి ప్రారంభించారు. DMÊHO డా కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏ ఎన్ ఎమ్, స్త్రీలు గర్భం ధరించిన వెంటనే నమోదు చేసుకొని సమగ్ర సమాచారమును రికార్డు చేసి అవసరమైన పరీక్షలు చేయించి, ప్రమాదకర లక్షణాలను ముందే గుర్తించి స్థానిక వైద్యాధికారి చేత మరియు స్త్రీ వైద్య నిపుణుల ద్వారా చికిత్సలు చేయించి సురక్షత కాన్పు అయ్యేవిధంగా అన్ని సేవలు అందించాలని, మాతృ మరణాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తరువాత ఆర్మన్-యూనిసెఫ్ (ARMMAN`UNICEF) NGO నుండి డా.బి. కావ్య మరియు డా.సర్వాణి గార్లుపాల్గొని క్రింద పేర్కొన్న విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది: జ్వరం, 20 వారాలలోపు రక్తస్రావము, మానసిక అనారోగ్యం, మూర్చ వ్యాధి, కామెర్లు,తగ్గిన పిండ కదలికలు,ఊపిరి సరిగ్గా ఆడకపోవడం,HIV సోకడం, అధిక రక్త పోటు,క్షయ వ్యాధి మొదలగు ఆరోగ్య సమస్యలు, వాటి నిర్ధారణ, చికిత్సలు,సమతులాహార ము,వ్యాయమం విశ్రాంతి మొదలగు విషయాలపై ఏ ఎన్ ఎమ్ ల యొక్క బాధ్యతల గురించి సవివరమైన శిక్షణను ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డా. శివకాంత్, ARMMAN`NGO శిక్షకులు డా. దీ. కావ్య మరియు డా. సర్వాణి లతో పాటు,డా. రాజు DLO గారు, డా. విద్య PO`CHI గారు,నాగరాజు శెట్టి హెల్త్ ఎడ్యుకేటర్లు,హన్మంతు హెల్త్ ఎడ్యుకేటర్, ఇంచార్జ్ గా అవినాష్,ఐణవీ మహేష్,సూపర్వైజర్ సురేష్ మరియు జిల్లాలోని ఏ ఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.

# హమాలీవాడ స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 13,( విజన్ ఆంధ్ర) : రిఫర్ చేసిన రోగుల చికిత్సల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్యులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందుతున్న వైద్య సేవలను వారు స్వయంగా పరిశీలించి, రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. హెచ్‌పీవీ టీకాలు మహిళల్లో ప్రాణాంతకమైన క్యాన్సర్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పీవీ టీకాలను బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థినులకు టీకాలు అందించేందుకు రిమ్స్ వైద్య బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను రిమ్స్ ద్వారా అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు చిన్న చిన్న సమస్యలకు కూడా హైదరాబాద్, యావత్మాల్ లేదా నాగ్‌పూర్ వంటి నగరాలకు వెళ్లి లక్షల రూపాయలు వృథా చేసుకోవద్దని కోరారు. రిమ్స్‌లోని అదునాతన వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య రంగంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష డిఎం హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, డిప్యూటి డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, డీఎంఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ జీ.రాజు, కౌన్సిలర్లు పద్మవర్ రాకేష్, గంట జీవన్, మెస్రం విలాస్, తోకల నరేష్, ఇజ్జగిరి సంజయ్, కాలనీవాసులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యాన్ని పాటించాలి

**- మేయర్, డిప్యూటీ మేయర్**
**- డ్రై డే ఫ్రైడే పై అవగాహన కల్పించిన మున్సిపల్ అధికారులు**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రజలంతా పారిశుధ్య కార్యక్రమాలు పాటించాలని మహబూబ్ నగర్ మేయర్ గుమ్మాల మమత డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డిలు కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ డివిజన్ లలో పరిశుభ్రత డ్రై డే ఫ్రై డే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 22,44,45, 37,38,41 , 42 డివిజన్ లలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,కమిషనర్ రామానుజుల రెడ్డి లు పర్యటించారు. రోడ్డు వెంబడి ఉన్న పొదలను తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. డ్రై డే ఫ్రైడేలిలో భాగంగా నీటిని కుండీల్లో,ఖాళీ పత్రాలలో నిలువ ఉంచుకోవద్దని, అలా ఉంచుకోవడం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించడం జరుగుతుందని, అందువలన నీటిని ఎప్పటికప్పుడు పారబోసి ఫ్రెష్ వాటర్‌ని పట్టుకోమని ఇంటింటికి తిరిగి అవగాహన కలిగించడం జరిగింది. తర్వాత పట్టణంలోని మంచి నీటి వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కార్పొరేటర్స్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మోహన్ రెడ్డి, రాజు వసంత, శానిటరీ ఇన్స్పెక్టర్స్ లక్ష్మణ్ ,శ్రీనివాస్ జి, వజ్ర కుమార్ రెడ్డి, ఖాదీగా సాయి కృష్ణ,ఆశా వర్కర్స్ , ఆఫీస్ సిబ్బంది,చీజజ స్టూడెంట్స్ , సీనియర్ సిటిజెన్ మరియు ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన బోథ్ అనిల్ జాదవ్



సిరికొండ ,మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సొంపల్లి గ్రామానికి చెందిన బోయిన్వాడ్ తులసిదాస్ మరియూ బరడే లక్ష్మణ్ గురువారం నిర్మల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందగ వారి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పరర్శించి ఇరు కుటుంబాలకు పది పది వేలు ఆర్థిక సహాయం అందించారు అదేవిండగా వారి పిల్లల చదువుకి తన సహాయ సహకారాలు అందిస్తాను అని అన్నారు. అనంతరం అదే రోడ్డు ప్రమాదంలో గాయలైన మాట్లేవాడ్ గజానంద్,బస్సెవాడ్ సుధాకర్,బస్సెవాడ్ మధుకర్,జగతాక్ రమేశ్వర్ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు..!!ఈ కార్యక్రమం స్థానిక బి. ఆర్.ఎస్.నాయకుడు సూర్యకాంత్ కదం, మాజీ ఎంపీటీసీ సూర్యకాంత్ పటేల్ మరియూ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

# అవినీతి అధికారికి ఆకలి ఎక్కువ ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి బోయ రంగన్న



అలంపూర్ మార్చి 13 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బోయ రంగన్న 15000 లంచం తీసుకుంటూ ఏసీబీ వారికి పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుని భార్యకు సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి 20,000 రూపాయలు లంచం మొత్తాన్ని డిమాండ్ చేశారు.మొదటి వాయిదా మొత్తాన్ని విడుదల చేయడానికి, అలాగే మిగిలిన (03) వాయిదాలను ఎటువంటి అంతరాయం లేకుండా మంజూరు చేయించడానికి (మొత్తం 4 వాయిదాలలో ఒక్కో వాయిదాకు రూ. 5,000 రూపాయలు చొప్పున ఫిర్యాదుదారు అభ్యర్థన మేరకు ఆ మొత్తాన్ని రూ. 15,000 రూపాయలకు తగ్గించారు. ఈ రోజు ఆ రూ. 15,000/- ను స్వీకరించారు. శుక్రవారం ఏసీబీ వారు వలపన్ని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రంగన్న ను నగదు రూపాయల తో సహా పట్టుకున్నారు.

ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది...

# జిల్లావ్యాప్తంగా పౌర సరఫరాల అధికారుల దాడులు

**-18 కేసులు నమోదు**
**-32 డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు**




కామారెడ్డి బ్యూరో మార్చ్ 12 (విజన్ ఆంధ్ర) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పౌర సరఫరాల అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాదీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు దాడుల వివరాలను వెల్లడించారు. జిల్లా కేంద్రంతో సహా బాన్స్ వాడ, ఎల్లారెడ్డి పట్టణాల్లోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇడ్లీ సెంటర్లపై ఈ దాడులు నిర్వహించారు.
కామారెడ్డి జిల్లా వారు తాడ్వాయి మండలంలోని శబరీషా గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసి గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల నిల్వలు, సరఫరా పరిస్థితిని పరిశీలించారు. పరిశీలనలో ప్రస్తుతం జిల్లాలో గృహ వినియోగ ఎల్ పీజీ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా సరిపడా నిల్వలు ఉన్నాయని, సిలిండర్ల సరఫరా నిరంతరాయంగా జరుగుతోందని, ఆందోళన చెందవద్దని సూచించారు. అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్) ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు కామారెడ్డి, బాన్సువాడ,ఎల్లారెడ్డి పట్టణాల్లోని వాణిజ్య సంస్థలపై దాడులు నిర్వహించారని, తనిఖీలలో కొన్ని వాణిజ్య సంస్థలు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఇది ఎస్సెన్సియల్ కమడిటీస్ యాక్ట్ 1955, పెట్రోలియం ప్రొడక్ట్స్ (రెగ్యులేషన్ అఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ దాడుల్లో మొత్తం 18 కేసులు నమోదు చేసి 32 గృహ వినియోగ ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బాన్సువాడాలో 4 కేసులు, 6 సిలిండర్లు, ఎల్లారెడ్డిలో 6 కేసులు, 12 సిలిండర్లు, కామారెడ్డి జిల్లా కేంద్రంలో 8 కేసులు నమోదు చేసి 14 సిలిండర్లు స్వాదీనపర్చుకున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

జిల్లాలో గ్యాస్ కొరత లేదు...

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ఎల్ పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లందరి వద్ద వినియోగదారుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని, దీనిపై ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అవసరానికి అనుగుణంగా ఎల్ పిజి గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవాలన్నారు. ఎల్ పి జి గ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ లేదా జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ ..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున జిల్లాలోని మసీదులు, వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు.రంజాన్ మాసం లో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశధ్య పనులు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీ వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో , మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీని ఏర్పాట్లు చేస్తామని, , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , పోలీస్ అధికారులు,మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రక్త మోడీన రహదారి, ఇందల్వాయి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం







వాషింగ్ జిల్లా, లీంగస్వామి




నసీమ బేగం, నాందేడ్

నిజామాబాద్ మార్చ్ 13(విజన్ ఆంధ్ర): విధి ఆడిన వింత నాటకంలో ఆ కలలన్నీ కన్నీటి గాథలుగా మిగిలి పోయాయి. కన్నతల్లి వెచ్చని ఒడిలో సేదతీరు తున్న ఆ ఏడేళ్ల పసివాడికి, అదే తన చివరి నిద్ర అని తెలియదు.గురువారం అర్ధరాత్రి వేళ ఇందల్వాయి మండలం గన్నారం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లి,కొడుకు తో పాటు మరో ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. ఇంద ల్వాయి ఎస్ఐ సందీప్ అందించిన ప్రాథమిక సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. హైదరాబాద్ నుంచి అకోలా వైపు డ్రైవర్ తో సహా మొత్తం 22 మంది ప్రయాణికులతో బస్సు బయలుదేరిందనీ తెలిపారు. రాత్రి సుమారు 2 గంటల సమయంలో గన్నారం వద్దకు చేరుకో గానే, డ్రైవర్ అజాగ్రత్త, నిద్రమత్తులో వాహనాన్ని నడపడంతో బస్సు నియంత్రణ తప్పి ఉంటుంద ని అనుకున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న సైన్ బోర్డులను బలంగా ఢీకొట్టి బోల్తా పడిందనీ అన్నారు. నిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా హాహాకారాలు చేస్తూ బస్సులో ఇరుక్కుపోయారనీ అన్నారు. ఈ ప్రమాదంలో మహారాష్ట్ర వాసి జిల్లాకు చెందిన మంజూష (30), ఆమె ఏడేళ్ల కుమారుడు రిషి, అలాగే బెంగుళూరు కు చెందిన అబ్బాస్(45), అలాగే రాహుల్ (30) మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో 11 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరో నలుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్ నుండి విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల ఇన్-చార్జులు, ఉపాధ్యాయులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ముందే చేరుకునేలా చూసుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, బెంచీల వంటి కనీస వసతులు ఉండాలని అధికారులను ఆదేశించారు. కాపీయింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులను అదనంగా నడపాలని హాల్ టికెట్ చూపించిన విద్యార్థులను ఉచితంగా అనుమతించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా గదిలోకి సెల్ ఫోన్లు తీసుకురాకూడదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, విద్య శాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, మార్చి 13,(విజన్ ఆంధ్రా); రేపటి నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు రాయనున్న పలువురు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతో, శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, వారిలో మనోధైర్యం నింపారు. పరీక్షల గురించి ఎటువంటి భయం చెందనవసరం లేదన్నారు. ఆత్మస్థైర్యంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




గద్వాల మార్చి 13 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతోహొస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు ఉండకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలన్నారు.అన్ని బూత్ లెవల్ అధికారులకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అదేవిధంగా మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే విధంగా కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు.డీఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్) పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు,బీఎల్ఓలు అంకితభావంతో పనిచేయాలని, సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,తహసిల్దార్ హరికృష్ణ,సి సెక్షన్ సూపరిడెంట్ మంజుల, ఎన్నికల విభాగం అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు ..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నారని , అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్ట్ ల వారిగా సిలబస్ మొత్తం పూర్తయిందా అని ఆరా తీశారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి , ప్రతిరోజు ఉదయాన్నే 5 గంటలకు విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను గణితంలో కలెక్టర్ సూటిగా ప్రశ్నలు వేసి, విద్యార్థులకు బోర్డు పై అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఇప్పటి నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని , పరీక్షలకు ఒక ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ఒకటికి రెండుసార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఇప్పటి నుండే గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం


**ఆదిలాబాద్‌లో 'ఇన్నోవేషన్ పంచాయత్' నిర్వహణ**
**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పనిచేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన యువత, విద్యార్థులు, ఆవిష్కర్తలు తమ వినూత్న ఆలోచనలను నిపుణుల ముందుంచి మార్గదర్శకత్వం పొందే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి దూరంగా ఉన్న జిల్లాలలో కూడా ప్రతిభావంతులైన యువతకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను సూచించే ఆలోచనలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆవిష్కరణలను వెలికితీయడంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి రాష్ట్ర స్థాయి నిపుణుల నుండి ప్రత్యక్ష మార్గదర్శనం లభిస్తుందని తెలిపారు. తమ ఆలోచనల ఆచరణ సాధ్యతపై నిపుణుల ద్వారా ఐడియా వ్యాలిడేషన్ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే ప్రోటోటైప్ తయారీ, స్టార్టప్ అభివృద్ధి, వ్యాపార విస్తరణకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక మార్గదర్శనం అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సెంటర్లు, స్టార్టప్ మద్దతు వ్యవస్థలతో అనుసంధానం చేసే అవకాశమూ కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు పోస్టర్‌లో ఇచ్చిన ాు= కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని యువత, విద్యార్థులు, ఆవిష్కర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వినూత్న ఆలోచనలను వాస్తవ రూపంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి కలకలం

**సూపర్వైజర్ సంజన విధుల నుంచి తొలగింపు**
**ఏసీబీ దాడుల్లో బయటపడిన డిజిటల్ ఆధారాలు**
**భర్త సంస్థ ఖాతాకు డబ్బులు మళ్లించినట్లు అనుమానం**
**బాధ్యతలు సరితా సేన్‌కు అప్పగింత**





కుత్బుల్లాపూర్, మార్చి (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న సంజనపై అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఆమెను విధుల నుంచి తొలగిస్తూ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన సోదాల్లో బయటపడిన ప్రాథమిక ఆధారాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 19న దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో సంజనకు సంబంధించిన అనధికారిక ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కొన్ని ఆధారాలు లభించినట్లు సమాచారం. ముఖ్యంగా వాట్సాప్ చాట్‌లు, ఇతర డిజిటల్ ఆధారాల్లో అక్రమంగా డబ్బులు స్వీకరించినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ లావాదేవీలు సంజన భర్తకు చెందిన సంస్థ ఖాతాకు మళ్లించబడినట్లు కూడా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఈ చర్యలు ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘించేలా ఉండటమే కాకుండా ప్రజా సేవల పారదర్శకతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు, సంబంధిత సీసీఏ నిబంధనల ప్రకారం ఆమెపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజనను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, దుండిగల్ సర్కిల్‌లో ఆమె నిర్వహిస్తున్న బాధ్యతలను తక్షణమే నిజాంపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సరితా సేన్‌కు అప్పగించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# జిల్లా జైలులో ...టి.బి. ముక్త్ భారత్ , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య శిబిరం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైలు లో శుక్ర వారం టీబీ ముక్త్ భారత్ మరియు 99 రోజుల ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళికలో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపును జైలు పర్యవేక్షణాధికారి గోపిరెడ్డి ప్రారంభించినారు మరియు జిల్లా టీబీ నియంత్రణ అధికారిని డాక్టర్ బి. సుమలత మరియు స్వాతి ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో టీబీ పరీక్షలు మరియు బిపి, షుగర్ మరియు ఇతర సుఖ వ్యాధుల పరీక్షలు 184 మంది ఖైదీలకు నిర్వహించడం జరిగినది....167 మంది ఖైదీలకు చాతీ ఎక్స్రే చేయడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపులో టిఎంఈ పలమరాలజీ పిజి విద్యార్థి పి. మీనా, రిమ్స్ హాస్పిటల్ అదిలాబాద్ , జైలు మెడికల్ ఆఫీసర్ పి. నిగమ్ రెడ్డి, జైలర్ పి. సూర్యప్రకాష్ రెడ్డి, చింతా శ్వేత, శేషాద్రి లెప్రా సొసైటీ, నాగభూషణ్, జిల్లా జైలు పారామెడికల్ సిబ్బంది దామోదర్, హారిక మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ

## -కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టికరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోని అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.

ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్




సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... యాసంగి ధాన్యం సేకరణకు గన్నీలు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లా లో వినియోగదారులకు గ్యాస్ కొరత లేదన్నారు. వినియోగదారులు ఎలాంటి గందరగోళానికి గురికావద్దన్నారు.జిల్లా లో గ్యాస్ నిల్వ , సరఫరా మీద ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామన్నారు. అసత్య ప్రచారాలను నమ్మ వద్దన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసి సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి,జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి మార్కెటింగ్ అధికారి సబితా , ఉద్యాన శాఖ అధికారి మాధవి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రాథమిక కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజాపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు అన్ని రకాల వైద్య సేవలందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిహెచ్సిలోని రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. వచ్చిన వాళ్ల వివరాలు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలని సూచించారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత పేషెంట్లకు ఏ ఏ ట్రీట్మెంట్, మెడిసిన్స్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్, మెడికల్, లేబర్ రూమ్ లను పరిశీలించారు. గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని అందులో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకొని సాధారణ ప్రసవాల ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. రోగులతో మాట్లాడుతూ ఏ సమస్య తో వచ్చారని అడిగి తెలుసుకొని వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పరిరక్షించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చ్ 13 (విజన్ ఆంధ్ర): భూగర్భ జలాలు పరిరక్షించడం వలన భవిష్యత్ తరాలకు తగినంత నీటి వనరులు అందుబాటులో ఉంటాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కేంద్రీయ భూగర్భ జల బోర్డు ఆధ్వర్యంలో భూగర్భ జలాల సంరక్షణపై ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటి ఎద్దడిని నివారించేందుకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. శాస్త్రవేత్తలు పరిశోధనలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఇంకుడు గుంతలు నీటి కుంటల ద్వారా భూగర్భ జలాలను పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమంలో 100 మంది గ్రామీణ ప్రాంతంలో పని చేసే వారికి కేంద్రీయ భూగర్భ జల శాఖ వారి అధ్యయనాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. సి జి డబ్ల్యూ రీజినల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పద్ధతుల ద్వారా భూగర్భ జల సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. అనంతరం భూగర్భ జలమండలి ముద్రించిన ఎన్ ఎ క్యూ యు ఐ ఎం రిపోర్ట్ మరియు జిల్లా రీఛార్జ్ మ్యాప్ ను విడుదల చేశారు.జిల్లా భూగర్భ జల అధికారి జ్యోతి కుమార్ మాట్లాడుతూ భువనగిరి నీటి ఎద్దడిని నివారించేందుకు భూగర్భ జల వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి జి డబ్ల్యూ బి శాస్త్రవేత్త యాదయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జె. ఏ. సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సుధీర్ కుమార్, మాధవ్ , సరిత, రేష్మ పిల్లాయి, సర్దాజ్ బాష సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): గంధ మల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధ మల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ దే అని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని, ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాధ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,, తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు



నిర్మల్ జిల్లా, మార్చి 13,(విజన్ ఆంధ్రా); పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడిన ఆమె జిల్లాలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, సరఫరా వ్యవస్థను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల గృహ అవసరాల కోసం అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందకూడదని ఆమె కోరారు. అలాగే జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏమాత్రం లేదు : జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 13, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీనీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిలిండర్ల స్టాక్ వివరాలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించి నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, జిల్లాలో మాత్రం ఎలాంటి కొరత లేదని వెల్లడించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వెంటనే వినియోగదారులకు సిలెండర్ లను అందజేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. బ్లాక్ మార్కెట్ చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ సదుపాయం ద్వారా అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ ఏజెన్సీ ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి కొరత



లేకుండా పౌరసరఫరా, రెవెన్యూ పోలీస్ శాఖలతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది ఉన్నా 1800-425-1939 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ తనిఖీలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, డీఎస్ఓ నందిని, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎన్ఫోర్స్ మెంట్ డి.టి మహేష్, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, మార్చి 13 ( విజన్ ఆంధ్ర): బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూతు స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు మ్యాపింగ్ ప్రక్రియ విధివిధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80 శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి కీలక సూచనలు చేశారు. జిల్లాలో జిల్లాలో బూత్ స్థాయి అధికారులను ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మసకతో కూడిన ఫోటోలు, లాజికల్ ఎర్రర్స్, మార్పులను గుర్తించి సరిచేసుకోవాలని తెలిపారు. డబుల్ వున్న ఓట్లను గుర్తించి వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 6, 7, 8 ఫారాల





పెండింగ్ లేకుండా చూడాలన్నారు. గుర్తింపు కార్డులు లేని బూత్ స్థాయి అధికారులకు కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణ, గ్రామ స్థాయిలలో మెరుగ్గా పనిచేసినట్లయితే మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని, దీనిపై తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెప్పిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర ): శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయనున్న విద్యార్థుల కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి భయం,ఆందోళన పడకుండా, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటి వరకు చదివిన చదువు పై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులతో ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో 13217 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 10 వతరగతి పట్టా విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు అని పేర్కొన్నారు.

## జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా , మార్చి 13,(విజన్ ఆంధ్రా); శుక్రవారం జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను, పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను బహుకరించారు. అడిషనల్ డీజీపీ ను కలిసిన వారిలో కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, తదితరులు ఉన్నారు.


## నిర్మల్ హోటళ్లలో తనిఖీలు.. డొమెస్టిక్ సిలిండర్‌లు స్వాధీనం




నిర్మల్ జిల్లా, మార్చి 13,(విజన్ ఆంధ్రా);నిర్మల్ పట్టణంలోని పలు హోటళ్లలో, రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు జిల్లా పౌరసరఫరాల అధికారులు తెలిపారు.శుక్రవారం 16 హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, గృహావసరాల కొరకు కేటాయించిన 29 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో చట్టానికి విరుద్ధంగా గృహ అవసరాల కొరకు కేటాయించిన సిలిండర్లను వ్యాపార అవసరాల కొరకు ఉపయోగించరాదని అధికారులు తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాల కొరకు ఉపయోగిస్తే, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 13 (విజన్ ఆంధ్ర): పదో తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 14వ తేదీ నుంచి మొదలయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై ఆయా మండలాల తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో వారి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులతో పాటు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, వైద్య చికిత్స, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి శ్రీనివాసరావు, డిఇఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, కుమారుడు అదృశ్యం



మల్కాజిగిరి, మార్చి 13, (విజన్ ఆంధ్ర):తల్లి, కుమారుడి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భగత్ సింగ్ నగర్ కు చెందిన కె.సునీత (27),రాజు భార్యభర్తలు. ఈ నెల 11వ తేదీన వీరిద్దరి నడుమ చిన్న పాటి గొడవ జరిగింది. ఈ నెల 12 న రాజు తన చిన్న కొడుకుని స్కూల్ కు తీసుకుని వెళ్ళాడు. అదే సమయంలో సునీత, మూగవాడైన తన పెద్ద కొడుకు హర్షవర్ధన్ (12) తో కలిసి ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి రాలేదు. భర్త రాజు వీరి ఆచూకీ కోసం చుట్టూ ప్రక్కల బందు మిత్రుల దగ్గర వాకబు చేసినా ఎటువంటి ఆచూకి లభించ లేదు. బాధితుడు శుక్రవారం దాంతో నేరేడ్ మెట్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

## ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 13 ( విజన్ ఆంధ్ర ): ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, దేశంలో పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. శుక్రవారం గుండ్లసింగారం గ్రామంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో ఆ కాలనీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి హాజరై మాట్లాడుతూ దేశంలోని పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ప్రధాని మోదీ పరిపాలనలో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. దేశంలో నెలకొన్న సమస్యలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైయ్యాయని విమర్శించారు. ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న అమెరికా, ఇజ్రాయెల్ ల సామ్రాజ్యవాదం నశించాలని, ఈ యుద్ధం కారణంగా మన దేశంలో పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అమెరికా యుద్ధ చర్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే మౌనం వీడి, ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని ఖండించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర ఏళ్ల కావొస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం కారణంగా రాష్ట్రంలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సిపిఐ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, పూజారి నరేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేస్తాం

## -జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర): జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో గ్యాస్ సరఫరా పరిస్థితి పై జిల్లా ఎస్.పి.డి.జానకి,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరి ప్రియ లతో కలిసి జిల్లా కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు,గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్‌లు, పౌర సరఫరాల శాఖ అధికారులు,డి.టి.లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్,సరఫరా పై సమావేశం లో సమీక్షించి ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు.అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని సూచించారు జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించిన,స్టాక్ నిల్వ చేసినా పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్.



ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు ,హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 31 6 ఏ కేసులు నమోదు చేసి 54 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు పౌర సరఫరాల అధికారులు వివరించారు. జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని,డెలివరీ బాయ్‌లు డైవర్ట్ చేయకుండా డీలర్‌లు వారికి ఆదేశాలు ఇవ్వాలని అన్నారు.గృహ అవసరానికి వినియోగించే సిలిండర్ వాణిజ్య అవసరాలకు 2 ఎస్త్ర రీ పిల్ చేయడం ప్రాణానికి ప్రమాదం అని తెలిపారు.గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామం.లో పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని,తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు సమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారి సూర్య కిరణ్,లీగల్ మెట్రాలజీ అధికారి రవీందర్,తదితరులు పాల్గొన్నారు

# భారత జనాభా గణన -2025



నిర్మల్ జిల్లా, మార్చి 13,(విజన్ ఆంధ్రా); భారత జనాభా గణన 2025 నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని జనాభా గణన సంచాలకుల కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లాలో కీలక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 16 నుండి 18 తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. జనాభా గణనకు సంబంధించిన విధానాలు, సమాచార సేకరణ, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణా తరగతులలో సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉన్నందున సోమవారం అనగా మార్చి 16న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఇందూర్ తిరుమలలో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం పాల్గొన్న మంత్రి కొండ సురేఖ

నిజామాబాద్ మార్చ్13:( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లో గల ఇందూర్ తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం కళ్యాణ వేడుకల్లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయం నేపథ్యం తెలుసుకొని తాను సంభ్రమాశ్చర్యాలకు గురి అయ్యానని మంత్రి అన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం సేవా తత్పరత తో సమాజ సేవ దృక్పథంతో, సమాజానికి జ్ఞానం అందించాలనే గొప్ప ఆలోచనతో ఈ ఆలయాన్ని శ్రీమాన్ నర్సింహారెడ్డి కట్టించడం చాలా గొప్ప విషయమని మంత్రి అన్నారు. స్వామివారి కల్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో అవకాశం దొరికితే మళ్లీ మళ్లీ ఇందూరు తిరుమలకు వస్తానని తెలిపారు. తిరుమల తిరుపతికి వెళ్లలేని వారు ఇందూరు తిరుమలలో ఆ భక్తిని, శక్తిని దక్కించు కోగలుగుతున్నారని అన్నారు. స్వామి వారి కల్యాణంలో పాల్గొంటే కన్యాదాన ఫలం వస్తుందని దేవనాథ జీయర్ స్వామి వారు అన్నారు. ఉదయం యజ్ఞ కార్యక్రమం ముగిసిన తరువాత స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పరిసరాలు భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమాల్లో దేవనాథ జీయరు స్వామి, ప్రముఖ సినీ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ రెడ్డి, ఆలయ ప్రధాన ధర్మకర్త నరసింహారెడ్డి, సినీ హీరో ఆశిష్, విజయసింహ రెడ్డి, రాములు, ప్రవీణ్, పృథ్వి,నరాల సుధాకర్, నర్సారెడ్డి, రాజేశ్వర్, రమేష్, భాస్కర్, నరేందర్, మురళి, యాజ్ఞాచార్యులు అనంత ఆచార్య, సంపత్ కుమార్ ఆచార్య, రోహిత్ కుమారాచార్యులు పాల్గొన్నారు.



మంత్రి కొండా సురేఖ కి ఘన స్వాగతం : అటవీ శాఖ పర్యావరణ ఎండోమెంట్స్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నిజామాబాద్ నగర మేయర్ ఉమా రాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మాజీ నగర మేయర్ ఆకుల సుజాత, ఏఐసీసీ కోఆర్డినేటర్ కప్‌కర్ గన్‌రాజ్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 13,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కాపాడాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)పట్టణ అధ్యక్షులు గాదె సత్యం అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండున్నర కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ నుండి మొదలుకొని మున్సిపల్ కార్పొరేషన్ వరకు భూదోపిడిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల డీమార్ట్ సమీపంలోగల నాలుగు ఎకరాల కోట్లాది రూపాయల విలువగల ప్రభుత్వ అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని భూకబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ దినపత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమైనాయని పేర్కొన్నారు. అట్టి భూములను ఉన్నతాధికారులు, మంచిర్యాల శాసనసభ్యులు చొరవ తీసుకొని విచారణ చేపట్టాలని భూకబ్జాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఇట్టి భూములపై హైకోర్టులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నెత్రుత్వంలో అప్పీల్ కు వెళ్తామని సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మొదటి సమావేశంలో అందరికీ అవకాశం ఇవ్వాలని తెలిపారు. కార్పొరేషన్ లో దుబారా ఖర్చులు పెట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. వేసవికాలంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేషన్ లోని 60 డివిజన్లో ప్రజలకు ఉపయోగమైన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 288, 289,293 లో గల భూములను ఎవరు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ పైన, మాజీ ఎమ్మెల్యే పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో చేసిన పనులను, ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులను వెంటనే చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ అబ్దుల్ సత్తార్, నాయకులు అంకం నరేష్, పల్లె భూమేష్, అత్తి సరోజ, తోట తిరుపతి, ఎడ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలు చేయాలి యూరియా యాప్ తొలగించాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు రక్షణ సమితి నాయకులు డిమాండ్

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ప్రతినిధి )మార్చి 13: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు పంటలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చి, మిగిలిన మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వకపోవడం ద్వారా రైతులను చిన్నచూపు చూస్తోందని రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో రైతు సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలనుపట్టించుకోవడంలేదనివిమర్శించారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు అన్ని పంటలకు సమానంగా భరోసా కల్పించే విధంగా రైతుభరోసారాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం అమల్లో ఉన్న యూరియా యాప్ వల్ల రైతులు అనేక



ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎరువుల కొనుగోలులో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ రైతులకు ఇబ్బందులు కలుగుతున్నందున యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి ప్రోత్సాహంకల్పించాలన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసిఉద్యమాలుచేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు రైతు సంఘాల నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి వెంకట్రాంరెడ్డి,బైరవ రెడ్డి, శ్రీరాం రెడ్డి, రవీందర్ రెడ్డి,భూపతిరెడ్డి, యధం రావు, రామచందర్ రావు,పులి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ, రెస్టారెంట్ ను తనిఖీ చేసిన కలెక్టర్

## ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు కాల్ చేయాలని వినియోగదారులకు సూచన



నిజామాబాద్, మార్చి 13 :( విజన్ ఆంధ్ర) గ్యాస్ కొరత నెలకొందనే వదంతుల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితుల పరిశీలన కోసం స్వయంగా తనిఖీలు నిర్వహించారు. నగరంలోని తిలక్ గార్డెన్ ఎదురుగా గల భారత్ గ్యాస్ ఏజెన్సీ అయిన శిల్పా ఎంటర్ ప్రైజెస్ ను, అదే ప్రాంతంలో కొనసాగుతున్న జాఫ్రాన్ హౌజ్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ లను శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా గ్యాస్ ఏజెన్సీని సందర్శించిన కలెక్టర్, ఆన్లైన్ బుకింగ్ వివరాలు పరిశీలించారు. ఎల్.పీ.జీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎన్ని బుకింగ్ లు అవుతున్నాయి, తదనుగుణంగా సిలిండర్ల పంపిణీ జరుగుతోందా అని ఆరా తీశారు. ఇప్పటికైతే ఎలాంటి కొరత లేదని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే గ్యాస్ కొరత వదంతుల వల్ల బుకింగ్ లు పెద్ద ఎత్తున పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తూ, సిలిండర్లను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆన్లైన్ బుకింగ్ లో వినియోగదారులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే సంబంధిత కంపెనీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు కాల్ చేయాలని వినియోగదారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జాఫ్రాన్ హౌజ్ మల్టీ కుషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు వండేందుకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను పరిశీలించారు. గృహ అవసరాలకు ఉద్దేశించిన డొమెస్టిక్ సిలిండర్లను వాడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వినియోగదారులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి ఉన్నారు.

# గ్యాస్ సరఫరాపై వదంతులను నమ్మొద్దు

## ప్రజలు ఎలాంటి భయాందోళన చెందొద్దు రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 13 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో ఎలాంటి ఎల్పిజి గ్యాస్ కొరతలేదని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాలు, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు,సీపీలు,ఎస్పిలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, అదనపు కలెక్టర్ ఎన్ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అబద్దపు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని



అధికారులను ఆదేశించారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు, వినియోగదారులు ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడ సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యా సంస్థలకు,వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిల్వ చేయడం, అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడినందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సాగునీరు, వివిధ పంటల సాగు, తదితర అంశాల గురించి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీ సంచులు,ధాన్యం నిల్వలకు తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆయిల్ పామ్ పంటల సాగు ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. కొన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం బాగుందని, మిగతా జిల్లాల్లోనూ ఆయిల్ పామ్ పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఎల్పిజి గ్యాస్, సాగునీరు, ఆయిల్ ఫామ్ పంటలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న వారిలో జిల్లా కలెక్టర్ తో పాటు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుధీర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మార్కెటింగ్ అధికారి అనురాధ, మార్క్ ఫెడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైజు తీసుకుంటామని పుస్తెల తాడు దొంగిలించిన ఇద్దరి అరెస్ట్..!

సిద్దిపేట , విజన్ ఆంధ్ర ,మార్చి 13: పుస్తెల తాడు సైజు తీసుకుంటామని నమ్మించి మోసపూరితంగా బంగారు పుస్తెల తాడు దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను సిద్దిపేట టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 28 గ్రాముల బంగారు పుస్తెల తాడు స్వాధీనం చేసుకొని నిందితులను న్యాయస్థాన రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన గున్నాల అనురాధ భర్త కీర్తిశేషులు వేణు. డిసెంబర్ 19, 2025న ఆమెకు దూరపు బంధువు అయిన ఎల్ల కనకరాజు తన భార్యకు పుస్తెల తాడు చేయించుకోవడానికి సైజు కావాలని చెప్పి సిద్దిపేటకు రావాలని కోరాడు. అనురాధ సిద్దిపేటకు వచ్చిన అనంతరం పారుపల్లి వీధిలో ఉన్న ఆభరణాల దుకాణానికి తీసుకెళ్లి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు తీసి గోల్డ్ స్మిత్ సిరికొండ నాగరాజుకు సైజు తీసుకోవాలని ఇచ్చాడు.కొంత సమయం పడుతుందని చెప్పి అనురాధను తన ఇంటి వద్దకు తీసుకెళ్లి విడిచిపెట్టాడు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్దకు రమ్మని చెప్పి పుస్తెల తాడు ఇచ్చాడు. ఇంటికి వెళ్లిన అనంతరం కొన్ని రోజుల తర్వాత అది నకిలీ పుస్తెల తాడు అని గుర్తించిన అనురాధ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులైన ఎల్ల కనకరాజు మరియు సిరికొండ నాగరాజులను అదుపులోకి తీసుకుని విచారించగా ఇద్దరూ కుమ్మక్కై మోసపూరితంగా బంగారు పుస్తెల తాడు దొంగిలించినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 28 గ్రాముల బంగారు పుస్తెల తాడు స్వాధీనం చేసుకుని నిందితులను న్యాయస్థాన రిమాండ్‌కు పంపించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ వెల్లడించారు.

# గ్యాస్ కొరత పై ఆందోళన వద్దు: మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

## గృహ వినియోగదారులకు సరిపడా సిలిండర్ లు సరఫరా చేస్తామని మంత్రుల భరోసా

మల్కాజిగిరి, మార్చి 13, (విజన్ ఆంధ్ర): గ్యాస్ కొరత పై ఆందోళన చెంద వద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు ఆందోళన చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందర గోళానికి గురి కావొద్దన్నారు. గృహ వినియోగదారులకు సరిపడా సిలిండర్ లు సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని, అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యా సంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా



మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడి నందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యల కు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసు కోవాలని ఆయన గ్యాస్ వినియోగ దారులకు సూచించారు. అదే సమయంలో అపోహ లను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దన్నారు. గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడు తూ యాసంగి ధాన్యం సేకర ణకు గన్నీలు,ధాన్యం నిల్వలకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్షిస్తూ బాట్లింగ్ ప్లాంట్ల వద్ద, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద, ఎల్పిజి సరఫరా వాహనా లకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా వినియోగదారులు ఎల్పిజి సిలిండర్స్ ను బ్లాక్ మార్కెట్ లకు తరలించిన యెడల కట్టినమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. జిల్లాలో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని వాటి డెలివరిలో ఏవైనా ఆటంకాలు ఎదురైనపుడు జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్లైన్ నం: 040-29700820 ను సంప్రదించాలన్నారు. గృహ సంబందిత అవసరా లకు సరఫరా చేసే ఎల్పిజి సిలిండర్లను ప్రతిరోజు ఆర్డిఓలు, తహశీలాదార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షించాల న్నారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దని, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసు పత్రిలకు, విద్యా సంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేం దుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డియమ్ సివిల్ సప్లయ్ సుగుణాబాయ్,జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర కళ, జిల్లా హార్టీకల్చర్ అధికారి శ్రీధర్, ఎల్పిజి జిల్లా కొ-ఆర్డినేటర్, ఎల్పిజి సేల్స్ ఆఫీసర్ సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు 'ఖాకీ' పహారా..

- కాపీయింగ్‌కు తావులేకుండా కట్టుదిట్టం!
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి కీలక ఆదేశాలు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లాలోని అన్ని పదవ తరగతి (SSC) పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి (SSC) వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పరిరక్షించేందుకు BNSS 2023 సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. ఈ ఆంక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు అమల్లో ఉంటాయి. ప్రతి పరీక్షా రోజు ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు



సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని సూచించారు. పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది మొబైల్ ఫోన్ల వినియోగాన్ని కూడా నిషేధించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు ప్రజలు మరియు తల్లిదండ్రులు పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం

**వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ రూ.16.10 కోట్లతో పూడిక తీత పనుల ప్రారంభం**

**మే 15 లోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం....**

హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ): భద్రకాళి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టినట్లు వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భద్రకాళి సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు కలెక్టర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్ లు టెంకాయ సమర్పించి పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం గా శాసనసభ్యులు మాట్లాడుతూ భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని , వరంగల్ నగర అభివృద్ధిలో కీలకమైన భద్రకాళి చెరువు పునరుద్ధరణ చేసి మరో పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టామని, గతంలో రూ. 9 కోట్ల అంచనా వ్యయం తో ప్రారంభించిన పూడికతీత పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ప్రస్తుతం రూ.16.10 కోట్ల




నిధులతో సమగ్రంగా చెరువు పూడికతీత పనులను చేపడుతున్నామని అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి అవాంతరాలు లేకుండా చెరువు పునరుద్ధరణ, మాఢ వీధుల నిర్మాణ పనులు చేపడుతున్నామని,అభివృద్ధి పనులలో ఎక్కడ రాజీ పడడం లేదని,సమష్టి నాయకత్వంతో వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భద్రకాళి చెరువు సుందరీకరణ ప్రక్రియ లో భాగంగా ఆలయం నుంచి బండ్ వైపు గ్లాస్ వంతెన ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దేశం నలుమూలల నుండి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ ప్రాంతాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, గతంలో 70 ఏళ్ల క్రితం పూడికతీత పనులు జరిగాయని గుర్తు చేసిన ఎమ్మెల్యే భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రస్తుత ప్రభుత్వ హయాం లో జరగడం తాను ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి పనులను మే 15 లోగా సుమారు 7 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీత పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మామిండ్ల రాజు, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈ ఈ కిరణ్ కుమార్ కుడా ఈ ఈ భీమ్ రావు, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, ఏ ఈ లు వేణు గోపాల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- నవజాత శిశువుల తల్లులకు యెన్నం హెల్త్ కిట్లు, హెల్త్ కార్డుల పంపిణీ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 (విజన్ ఆంధ్ర ): పేద ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్యం అందిస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం హబూబ్ నగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవమైన మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే హెల్త్ కిట్లు, యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగర్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే "ఆరోగ్య మహబూబ్ నగర్"గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేస్తూ,



ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రసవం అనంతరం తల్లులు మరియు శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన యెన్నం హెల్త్ కిట్లు మరియు యెన్నం హెల్త్ కార్డులను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జగం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్గి శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సాయి కృప హాస్పిటల్‌ను సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

**విజన్ ఆంధ్ర కథనానికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు**


**ఈ ఆసుపత్రికి పేషెంట్లు రావద్దు**

**జిల్లా డిఎంహెచ్వో రవికుమార్**


కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో మైనర్ బాలికకు అబార్షన్!

విజన్ ఆంధ్ర






కొల్లాపూర్ మార్చి 13 (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో గత కొన్ని రోజుల క్రితం ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేసిన ఆస్పత్రి యజమాని ఒక గైనకాలజిస్ట్ ను మరొక సిబ్బందిని కొల్లాపూర్ గౌరవనీయ స్థానం 14 రోజుల రిమాండ్ కు ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ గారి జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో ఒక మీటింగ్ ను నిర్వహించుకుని పోలీసు వాళ్ళు ఏదైతే కంప్లైంట్ ఇచ్చారో దాని ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో ఒక కమిటీని నియమించి కమిటీ తీర్మానం అనేది ఆసుపత్రినీ సీజ్ చేయమని ఇచ్చారు దానిలో భాగంగా లీగల్ మైనర్ బాలికకు అబార్షన్ చేశారు అని నిర్ధారణ కావడంతో హాస్పిటల్లో సీజ్ చేయడం జరిగిందని జిల్లా డీఎంహెచ్వో మీడియా ముందు తెలిపారు. అలాగే ఈ ఆసుపత్రికి పేషెంట్లు ఇవ్వరు రావద్దని ప్రజలను ఆయన కోరారు . మీతో ఏమన్నా హాస్పిటల్ కి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకి జిల్లా వైద్య అధికారి ఇచ్చిన వివరణ కొన్ని రోజుల కింద ఈ ఆస్పత్రిలో అబార్షన్ జరిగిందని వచ్చిన ఆరోపణలకు మాకు ఆ ఆరోజు అబార్షన్ జరిగినట్లు ఏమీ ఆధారాలు ఆస్పత్రిలో లభించలేదని కానీ మైనర్ బాలిక ఈ హాస్పిటల్లో తనకు అబార్షన్ జరిగిందని పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఇంకా పోలీస్ వాళ్ళు నివేదిక ఎంక్వయిరీ ని బట్టి పరదారు గా మేము చర్యలు తీసుకుంటామని , ఇది సస్పెన్స్ లో ఉంది కాబట్టి నిందితులు రిమాండ్ అయినందుకు హాస్పిటల్ ను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా డిఎంహెచ్ఓ పత్రిక జర్నలిస్టులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ పోలీసులు ఉన్నారు.

# సిద్దులూరులో ప్రజాప్రగతి పనుల ఆకస్మిక తనిఖీ

- చిన్నారులు ఆటపాటలతో శారీరకంగా దృఢంగా ఎదగాలి
- పిల్లలతో పాటు కలిసి భోజనం చేసిన సిఈఓ సుధీర్
- సిఈఓ సుధీర్, ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 ( విజన్ ఆంధ్ర ) : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులను ఆకస్మికంగా తనిఖీ చేశామని సిఈఓ సుధీర్, ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్ సంయుక్తంగా అన్నారు. ప్రగతి పనులలో భాగంగా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలో గల సిద్దులూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎం.శ్రీనివాస్, కార్యదర్శి ఇంద్రపాటి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రగతి, ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. వ్యర్థాలలో నీరు నిల్వ ఉండ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని వారు స్పష్టం చేశారు.



ప్రాథమిక పాఠశాల అంగన్ వాడీ కేంద్రాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని వారు హితవు పలికారు. ఊరిలో గల ఓపెన్ సైడ్ డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలన్నారు. అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆట పాటలతో శారీరకంగా దృఢంగా ఎదిగేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీసి, పిల్లలతో పాటు కలిసి భోజనం చేశామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పిల్లలకు అందించాలి అని వారు చెప్పారు. పిల్లలు కల్లాకపటం ఎరుగని దేవుళ్ళని వారు కొనియాడారు. చిన్నారులకు మంచి క్రమం శిక్షణతో విద్యను అందించగలిగితే భావిభారత పౌరులుగా ఎదిగేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరెంట్ వెంకటేశం గౌడ్, ఎంపిపి ఎస్ ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, అంగన్ వాడీ కేంద్రాల ఉధ్యాయురాళ్ళు విజయలక్ష్మి, కొమురమ్మ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# గ్యాస్ కొరతను నియంత్రించి బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి : బీఎల్పీ డిమాండ్

సిద్దిపేట, విజన్ ఆంధ్ర, మార్చి 13 : దేశంలో పెరుగుతున్న గ్యాస్ కొరతను వెంటనే నియంత్రించి, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని బ్లాక్ మార్కెట్ దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్పీ) సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా బీఎల్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తలారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను అంచనా వేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభం కాకముందే దేశ ప్రజలకు దాదాపు మూడు నెలలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రులు ప్రకటించారని, అయితే యుద్ధం ప్రారంభమై రెండు వారాలు కూడా గడవక ముందే గ్యాస్ కొరత ప్రభావం సామాన్య ప్రజలపై పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కేవలం గ్యాస్ వరకే పరిమితమవుతుందా లేక పెట్రోల్, డీజిల్ మరియు



నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం చూపుతుందా అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ప్రజల్లో నెలకొన్న ఆందోళన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గ్యాస్, నిత్యావసర వస్తువుల సరఫరాను సక్రమంగా నిర్వహించాలని కోరారు.బ్లాక్ మార్కెట్‌ను పూర్తిగా అరికట్టి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై ఎలాంటి ప్రభావం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే దేశం, రాష్ట్రం, జిల్లా స్థాయిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దబ్బెట ఆనంద్, బీఎల్టీయూ నాయకుడు ర్యాకం మహేష్, బీఎల్పీ జిల్లా నాయకులు దబ్బేట భగవాన్, సడిమెల బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపు

**కార్యాచరణ వాల్ పోస్టర్ ను విడుదల చేసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు**

కొత్తగూడెం బ్యూరో మార్చి 14(విజన్ ఆంధ్ర): సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందున గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమం లో వారు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్ను విడుదల చేసింది, ఏఐటియుసి ఈ నెల 17 నుండి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరియు ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపు నివ్వడం జరిగిందని, కావున జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి మనుగడను కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ,బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు, నరేష్,నితిన్, సోమయ్య, తాతిదారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.